ప్రజాశక్తి

ఆదివారం 21 జనవరి 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

అంగన్వాడీలకు విస్తృత మద్దతు

- ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో కార్మిక, ప్రజాసంఘాల రాస్తారోకో
- పలువురు నేతల అరెసు

అంగన్వాడీలకు కార్మిక, ప్రజాసంఘాలు మద్దతుగా నిలిచాయి. వారి సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోవడం పట్ల నిరసన వ్యక్తం చేశాయి. రెండు జిల్లాలవ్యాప్తంగా రాస్తారోకోలు నిర్వహించాయి. ఈ సందర్భంగా పలువురు నేతలను పోలీసులు అరెస్టు చేశారు. ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె శనివారం నాటికి 40వ రోజుకు చేరుకుంది. నిరవధిక దీక్షలు కొనసాగుతున్నాయి. విజయవాడలో దీక్షలో కూర్చున్న సుబ్బరావమ్మ, గజలక్ష్మి ఆరోగ్యం క్షీణించడంతో ఆస్పత్రికి తరలించారు. దీంతో ఉద్యమం మరింత ఉధృతరూపం దాల్చింది. (వార్తలు లోపలి పేజీల్లో)

విజయవాడలో ఎన్‌సిహెచ్.శ్రీనివాస్‌ను, గన్నవరంలో వై.నరసింహారావును అరెస్టు చేస్తున్న పోలీసులు

మచిలీపట్నంలో రాస్తారోకో చేస్తున్న నేతలు

కళాకారులతో మంత్రి రోజా, మేయర్ భాగ్యలక్ష్మి, ఎంఎల్ఏ విష్ణు తదితరులు

కళాకారులకు సంక్షేమ పథకాలు

గుర్తింపు కార్డుల ప్రదానోత్సవంలో మంత్రి రోజా

ప్రజాశక్తి - విజయవాడ : సాంస్కృతిక సంబరాల్లో గుర్తించిన కళాకారులకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకున్నామని, దీనిలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా కళాకారులకు గుర్తింపు కార్డులు అందజేస్తున్నామని పర్యాటక, సాంస్కృతిక, యువజనాభివద్ధి శాఖామంత్రి ఆర్.కె. రోజా అన్నారు. రాష్ట్ర సజనాత్మకత, సాంస్కృతి సమితి (భాషా సాంస్కృతిక శాఖ) ఆధ్వర్యంలో శనివారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో కళాకారులకు గుర్తింపు కార్డుల ప్రదానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ తోటి కళాకారులందరికీ గుర్తింపుకార్డుల పంపిణీ కార్యక్రమంలో ఓ మంత్రిగా పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. నవరత్నాలు పథకాల ద్వారా కళాకారులకు మన రాష్ట్ర ప్రభుత్వం ఎంతో మేలు చేకూర్చిందన్నారు. రాష్ట్రం విడిపోయాక కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వలేదని, గుర్తింపు కార్డులు లేక కళాకారులు చాలా ఇబ్బందులు పడ్డారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సజనాత్మకత, సాంస్కృతిక సమితి క్రియేటివ్ హెడ్ యల్.జోగి నాయుడు, చైర్ పర్సన్ వంగపండు ఉష, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, సాహిత్య అకాడమీ చైర్ పర్సన్ శ్రీలక్ష్మి, మాట్లాడారు. సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణువర్ధన్, దశ్య కళల అకాడమీ చైర్ పర్సన్ కె.సత్య శైలజ, సంగీత నత్య అకాడమీ చైర్ పర్సన్ పి.శిరీష, సైన్స్‌టెక్నాలజీ అకాడమీ చైర్ పర్సన్ టి.ప్రభావతి, అధికార భాషా సంఘం సభ్యులు మస్తానమ్మ, రాష్ట్ర సాంస్కృతిక శాఖ సీఈవో మల్లిఖార్జునరావు పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన వివిధ రంగాలకు చెందిన 4వేల మంది కళాకారులకు గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు కళాకారులు ప్రదర్శించిన నత్యాలు, గీతాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

దంపతుల ఆత్మహత్య

క్షణికావేశానికి రెండు ప్రాణాలు బలి

ప్రజాశక్తి - గుడివాడ : కృష్ణాజిల్లా గుడివాడ వాసవి నగర్‌లో విషాదం చోటుచేసుకుంది. ఐదు వందల రూపాయల కోసం దంపతుల మధ్య జరిగిన స్వల్ప వివాదం భార్యాభర్తల మరణానికి దారి తీసింది. ఈ వివాదంలో భర్త కొలుసు రాంబాబు (42), భార్య కనకదుర్గ (38) వేర్వేరుగా ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. ట్రావెల్స్ బస్సు

డ్రైవర్‌గా పనిచేస్తున్న కొలుసు రాంబాబు, భార్య కనకదుర్గ కుటుంబ సభ్యులతో కలిసి వాసవి నగర్‌లో నివసిస్తున్నాడు. వారికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. మద్యానికి బానిసవడంతో రాంబాబు పలుచోట్ల ఉద్యోగం కోల్పోయాడు. ప్రస్తుతం ఏలూరులోని ఓ ప్రైవేట్ ట్రావెల్స్‌లో బస్సు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. మెకానిక్‌గా పని చేస్తున్న కుమారుడు గౌతమ్ ఫోన్‌కు ఇటీవల తండ్రి రాంబాబు రూ.4 వేలు ఫోన్ పే చేశాడు. మద్యానికి డబ్బులు అవసరమై రెండు విడతలుగా కుమారుడి వద్ద నుండి రాంబాబు వెయ్యి రూపాయలు తీసుకున్నాడు. తిరిగి రూ.500 కావాలని భార్యను అడగాడు. దీంతో ఇద్దరి మధ్యా స్వల్ప వివాదం చోటుచేసుకుంది. భార్యతో గొడవపడిన రాంబాబు శనివారం ఇంట్లో ఉరి వేసుకోగా, కుటుంబ సభ్యులు హుటాహుటిన గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. అప్పటికే రాంబాబు మరణించినట్లు వైద్యులు (మిగతా 6లో)

టిడిపి గూటికి తిరువూరు ఎంఎల్ఎ?

వైసిపిని వీడనున్న రక్షణ నిధి

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

వైసిపికి చెందిన తిరువూరు ఎంఎల్ఎ రక్షణ నిధి తన పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధమవుతున్నారు. అంతేకాకుండా త్వరలో ఆ పార్టీని కూడా వీడనున్నట్లు చర్చ సాగుతోంది. తొలుత ఎంఎల్ఎ పదవికి రాజీనామా చేసిన అనంతరం వైసిపి ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామా చేయనున్నట్లు తెలిసింది. వైసిపి ప్రకటించిన నాలుగో జాబితాలో తిరువూరు ఇన్చార్జిగా ఇటీవల టిడిపి నుండి వచ్చిన మాజీ ఎంఎల్ఎ నల్లగట్ల స్వామిదాస్‌ను నియమించారు. దీంతో ఎంఎల్ఎ కొక్కిలిగడ్డ రక్షణ నిధి తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. రెండు పర్యాయాలు ఎంఎల్ఎగా గెలిచిన తనకు సీటు కేటాయించక పోవడం అన్యాయమని, ఇది తన మనసును గాయపరచిందని ఆయన బహిరంగంగానే వ్యాఖ్యానించారు. సీటు రాకుండా చేసేందుకు పార్టీ పెద్దలు, ప్రత్యర్థులు హైడ్రామాకు తెర తీసినట్లు ఆయన సన్నిహితులు చర్చించుకుంటున్నారు. సీటు రాదని ముందుగానే రక్షణ నిధి ఊహించుకొని టిడిపి నేతలతో టచ్‌లోకి వెళ్లారని, దీంతోనే అభ్యర్థిని మార్చాలనే నిర్ణయానికి సిఎం వచ్చారనే డ్రామాను తెరపైకి తెచ్చినట్లు చెబుతున్నారు. దీంతోపాటు చంద్రబాబును, లోకేష్‌ను తిట్టాలని వైసిపి అధిష్టానం ఆదేశించిందని, కానీ అలా తిట్టకపోవడం వల్లే సీటు రాలేదని మరో డ్రామాను కూడా తెరపైకి తెచ్చినట్లు చెబుతున్నారు. విజయవాడ ఎంపి కేశినేని నాని సిఎం జగన్‌ను కలవక ముందు నుంచే తిరువూరు సీటుపై కన్నేశారని, రక్షణ నిధికి బదులుగా నల్లగట్ల స్వామిదాస్‌కు ఇవ్వాలనే నిబంధన పెట్టారని, దీంతో అనేక రకాల సర్వేలు చేయించి రక్షణ నిధికి ప్రతికూలంగా, నల్లగట్ల స్వామిదాస్‌కు అనుకూలంగా ఉందని రిపోర్టులు రూపొందించారని అంటున్నారు. ఈనేపథ్యంలో గత కొంత కాలంగా వైసిపి కార్యక్రమాలకు రక్షణ నిధి దూరంగా ఉంటున్నారు. జనవరి 1న సిఎం జగన్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పేందుకు కూడా ఆయన వెనకడుగు (మిగతా 6లో)

ఎన్నికల వేళ తెరపైకి

మచిలీపట్నం - రేపల్లే రైల్వే లైన్

- మరోసారి డిపిఆర్‌కు కేంద్రం ఉత్తర్వులు
- బడ్జెట్లో నిధులు కేటాయింపుపై ఊహాగానాలు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

కృష్ణాజిల్లా మచిలీపట్నం-బాపట్ల జిల్లా రేపల్లె రైలు మార్గం ఎన్నికల వేళ మరోసారి తెరపైకి వచ్చింది. ఈ రైలు లైనుకు సమగ్ర నివేదిక (డిపిఆర్) సిద్ధం చేయాలని కేంద్ర ప్రభుత్వం రైల్వే బోర్డుకు ఆదేశాలు జారీ చేసింది. గతంలో రూపొందించిన డిపిఆర్ రైల్వే బోర్డు వద్ద పెండింగ్‌లో ఉన్న క్రమంలో సార్వత్రిక ఎన్నికలకు కొద్ది రోజుల ముందు మరో డిపిఆర్‌కు కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. దీంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే 2024-25 ఓటాన్ అకౌంట్ బడ్జెట్లో ఈ ప్రాజెక్టుకు నిధులు కేటాయిస్తుందనే ఊహాగానాలు వినవస్తున్నాయి.

గతంలో రూ.3,484. 54 కోట్లతో డిపిఆర్

చారిత్రంగా ఎంతో ప్రాచీన నగరంగా పేరున్న మచిలీపట్నం ఓడరేవు మూతపడిన తర్వాత ఓ కార్నర్ పాయింట్‌గా మిగిలిపోయింది. అభివృద్ధిలో వెనుకబడింది. ఓడరేవు నిర్మాణంతోపాటు కోస్తా ప్రాంత అభివృద్ధికి కీలకమైన కాకినాడ-కోటిపల్లి, అమలాపురం, రాజోలు, నరసాపురం మీదుగా మచిలీపట్నం-రేపల్లె, నిజాంపట్నం-బాపట్ల వరకు లింకు రైలు మార్గం ఏర్పాటు చేయాలనే డిమాండ్ ముందుకు వచ్చింది. పోర్టు నిర్మాణం, లింకు మార్గం ఏర్పాటైతే మచిలీపట్నం ప్రధాన జంక్షన్‌గా మార్పుచెంది పట్టణ, సమీప తీర ప్రాంతాల అభివృద్ధికి బాటలు పడతాయని భావిస్తున్నారను. ఈ నేపథ్యంలో నరసాపురం- బంటుమిల్లి మీదుగా 74 కిలోమీటర్ల లింకు రైలు మార్గానికి రూ.1542 కోట్లు, మచిలీపట్నం -రేపల్లె 55 కిలోమీటర్ల రైలు మార్గం నిర్మాణానికి మరో రూ.1151.63 కోట్లు, రేపల్లె-నిజాంపట్నం బాపట్లకు 45. 81 కిలోమీటర్లు లింకు మార్గానికి మరో రూ.792. 33 కోట్లు వ్యయం అవుతుందని గతంలో రైల్వే బోర్డు నివేదిక రూపొందించింది. మొత్తం 164.84 కిలోమీటర్ల దూరానికి రూ.3,484.54 కోట్లు వ్యయం అవుతుందని గత డిపిఆర్‌లో పేర్కొన్నారు. పాత నివేదికలు కేంద్ర రైల్వే బోర్డుకు చేరినా సుదీర్ఘకాలంగా ఈ ప్రాజెక్టు పెండింగ్‌లోనే ఉంది.

నిధులు విడుదలే కీలకం

మచిలీపట్నంలో ఏడు నెలల నుండి పోర్టునిర్మాణ పనులు జరుగుతున్నాయి. పోర్టు నిర్మాణం పూర్తయితే ఓడల్లో వచ్చే సరుకు రవాణాకు గూడ్స్ రైళ్లు అవసరం. ఈ క్రమంలోనే పోర్టుకు అనుసంధానంగా రైలు మార్గానికి భూమిని సేకరించారు. దీంతో మచిలీపట్నం -రేపల్లె రైలు మార్గం మరోసారి తెరపైకి వచ్చింది. అయితే మరి కొద్దిరోజుల్లో సార్వత్రిక ఎన్నికలు రానున్నాయి. ఈనేపథ్యంలో కేంద్రం ప్రవేశపెట్టే బడ్జెట్లో నిధులు కేటాయింపులే ప్రాజెక్టు ముందడుగు వేయడానికి కీలకం కానున్నాయి.

కాలుష్యానికి వ్యతిరేకంగా కెమికల్ కర్మాగారం వద్ద ధర్నా

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని ముక్తేశ్వరపురం (ముక్త్యాల) గ్రామ సమీపంలో ఉన్న కోహెన్స్ లైఫ్ సైన్సెస్ కెమికల్ కర్మాగారం విస్తరణ మూలంగా వస్తున్న కాలుష్యం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు శనివారం ఫ్యాక్టరీ గేటు వద్ద ధర్నా చేపట్టారు. కోహెన్స్ లైఫ్ సైన్సెస్ కెమికల్ కర్మాగారం వల్ల ఇప్పటికే నీటి కాలుష్యం, వాయు కాలుష్యం వల్ల ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని, రైతుల పంట పొలాలు దెబ్బ తింటున్నాయని, కృష్ణా నది సైతం కంపెనీ మూలంగా నీటి కాలుష్యం జరుగుతుందని ఆందోళనకారులు ఆరోపించారు. కంపెనీ వారికి ఎన్నోసార్లు సమస్యలను మొరపెట్టుకున్న వారు మాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కర్మాగారం నుండి వెలువడుతున్న కెమికల్ కాలుష్యం వలన ఈ ప్రాంత ప్రజలు తీవ్రంగా ఆరోగ్య పరంగానూ, పంట దెబ్బ తినటంతో ఆర్థికంగా నష్టపోతున్నారని తక్షణమే ప్రభుత్వం స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కంపెనీ గేటు ముందు గ్రామస్తులు ఆందోళన చేస్తున్న విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలం వద్దకు చేరుకున్నారు. ఈ సమస్యపై ఫ్యాక్టరీ యాజమాన్యం సోమవారం నాటికి పరిష్కరిస్తారని పోలీసులు హామీ ఇవ్వటంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు.

ఫ్యాక్టరీ గేటు వద్ద ధర్నా చేస్తున్న గ్రామస్తులు

పేదల కోసమే సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి - కంచికచర్ల : పేద ప్రజలను ఆదుకునేందుకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందజేసిన ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ ప్రదాత అని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు అన్నారు. కంచికచర్ల మండలం గండేపల్లిలో శనివారం ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాల అమలు తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయటమే కాకుండా, సంక్షేమ పథకాలను తూచ తప్పకుండా అమలు చేసిన ఘనత దేశ చరిత్రలో జగన్‌కె దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొక్కా రవి, ఉప సర్పంచ్ బెల్లంకొండ సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు

మహిళలతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ

కళాశాలలో ల్యాబ్ ప్రారంభం

ప్రజాశక్తి మైలవరం : నూతన ఆలోచన ద్వారానే కొత్త ఆవిష్కరణలు సాధ్యమని ఎఫోర్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ విజయవాడ సిఇఒ డి.రామకృష్ణ పేర్కొన్నారు. స్థానిక లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ అండ్ ఎంటర్ ప్రన్యూర్షిప్ ల్యాబ్‌ను కళాశాల హానరీ చైర్మన్ లక్కిరెడ్డి జయప్రకాశ్ రెడ్డి, ప్రెసిడెంట్ జి.శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్పులకు అనుగుణంగా టెక్నాలజీని ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అప్పారావు, డీన్స్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

సిఇఒ రామకృష్ణను సన్మానిస్తున్న దృశ్యం

పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండ లంలోని గరికపాడు డాక్టర్ కె.ఎల్ రావు కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.కృష్ణంరాజు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయ సాంకేతికత యాజమాన్య సంస్థ (ఆత్మ) వారి సౌజన్యంతో పుట్టగొడుగుల పెంపకంపై శనివారం నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని డాక్టర్.ఆర్.ప్రభావతి, (గృహ విజ్ఞాన శాస్త్రవేత్త) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ డాక్టర్ కృష్ణంరాజు మాట్లాడుతూ పుట్టగొడుగులు పోషకాల గని అంతే కాకుండా ముఖ్యంగా గ్రామీణ మహిళలకు, యువత, యువకులకు స్వయం ఉపాధి కూడా చక్కటి అవకాశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.ఆర్ ప్రభావతి, గృహ విజ్ఞాన శాస్త్రవేత్త పెంపక విధానాన్ని ప్రయోగపూర్వకంగా, శిక్షణ పొందే వారి చేత చేయించి అందులోని మెళకువలను వివరించారు. డాక్టర్ పి.యస్.శివప్రసాద్, (సేద్యవిభాగం), డాక్టర్ ఎన్.రాజశేఖర్, డాక్టర్ కె.లక్ష్మీ కళ (ఉద్యాన వన విభాగం), షేక్ అబ్బాస్ అలీ (విస్తాత వక్త శాస్త్ర అధ్యాపకుడు), యువత, మహిళలు రైతులు పాల్గొన్నారు.

సిసిరోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక 47వ డివిజన్‌లోని కె.ఎల్.రావు నగర్‌లో గల ఏనుగుల లక్ష్మణరావు వీధి, 6,7 లైన్లకు గానూ నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్లకు మాజీ మంత్రి పశ్చిమ నియోజకవర్గం శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఇన్‌ఛార్జ్ ఆసిఫ్ స్థానిక కార్పొరేటర్ గోదావరి గంగా, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ డి.రమణ పాల్గొన్నారు.

డాక్టర్ ఇండ్లకు లోక్‌నాయక్ అవార్డు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరానికి చెందిన ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డికి విశాఖలో జరిగిన కార్యక్రమంలో లోక్‌నాయక్ అవార్డుతో ఫౌండేషన్ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సినీహీరో మెగాస్టార్ చిరంజీవి పాల్గొని డాక్టర్ ఇండ్లను సత్కరించి అవార్డులను అందచేశారు. ఇండ్లతో పాటు ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్, బెంగుళూరుకు చెందిన రాధా కృష్ణంరాజు, పర్యాటక నిపుణులు విల్సన్ సుధాకర్‌ను సత్కరించినట్లు డాక్టర్ ఇండ్ల తెలిపారు. ఎంతో మంది అనేక రకాలైన మానసిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నవారికి సేవలందించిన డాక్టర్ ఇండ్లకు అవార్డు లభించడం ఆనందంగా ఉందన్నారు.

తిరుమలగిరి ఆలయ చైర్మన్‌గా భరద్వాజ్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: రాష్ట్రంలోనే ఎంతో ప్రసిద్ధి చెందిన తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి చైర్మన్‌గా వత్సవాయి మండలం మక్కపేట గ్రామానికి చెందిన కొమరగిరి భరద్వాజ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా శనివారం ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను నివాసంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ నుండి వచ్చిన నియామక ఉత్తర్వులను ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను ఆలయ చైర్మన్ భరద్వాజ్‌కి అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా భరద్వాజ్ మాట్లాడుతూ యాత్రికుల మనోభావాలకు అవరోధం కలగకుండా గౌరవభావంతో చూసుకుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మాజీ చైర్మన్ పసుపులేటి సుబ్రహ్మణ్యం, విశ్వ భారతి శ్రీలక్ష్మి కళాశాల డైరెక్టర్ కె.పద్మ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సామినేనిని కలిసిన భరద్వాజ్

వాటర్ ఫిల్టర్ బెడ్ల పరిశీలన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నంలోని వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ రాపిడ్ గ్రావిటీ శాండ్ ఫిల్టర్లో వాటర్ ఫిల్టర్ చేసే బెడ్లలో డాక్టర్ ఎన్టీటిపిఎస్ బూడిద కలవడంతో మైలవరం నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాలు జి.కొండూరు, రెడ్డిగూడెం, మైలవరం, ఇబ్రహీంపట్నంలకు అందించే రక్షిత మంచినీరు కలుషితం కావడంతో కొండపల్లి మున్సిపాలిటీ పరిసర ప్రాంతాలకు మంచినీరు సరఫరా ఆపేశారు. దీంతో కొండపల్లి మున్సిపాలిటీ వాసులు తాగునీటికి ఇబ్బంది పడుతున్నారు. కొండపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్లు టిడిపి నేతలు శనివారం ఇబ్రహీంపట్నం వాటర్ ఫిల్టర్ బెడ్లను పరిశీలించారు. ప్రజా ప్రతినిధులు సమస్యను తెలియజేసేందుకు ఫోన్ చేస్తే కనీసం మున్సిపల్ కమిషనర్ స్పందించ లేదన్నారు. సమస్యను కలెక్టర్, ఆర్ డబ్ల్యూఎస్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని టిడిపి నేతలు అన్నారు. కొండపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు చెన్నుబోయిన చిట్టిబాబు, సిహెచ్.శ్రీనివాసరావు, ధరణికోట విజయలక్ష్మి, కరిమికొండ శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. సమస్యపై ఆర్.డబ్ల్యుఎస్ ఎఇ దయానందన్ వివరణ కోరగా ఫిల్టర్ బెడ్‌లో బూడిద తొలగించి శుభ్రం చేస్తున్నందున నీటి సరఫరా ఆపినట్లు తెలిపారు. ఎన్‌టిటిపిఎస్ దష్టికి సమస్యను తీసుకు వెళ్లి బూడిద తొలగించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఫిల్టర్ బెడ్‌లు పరిశీలిస్తున్న దృశ్యం

అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండలం పెండ్యాల గ్రామంలో ఎంపి కేశినేని నాని నిధులతో రూ.40 లక్షలతో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకు, రూ.30 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను శనివారం ప్రారంభించారు. నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపి కేశినేని నాని, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందిగామ అభివృద్ధి కి రాజకీయాలకతీతంగా అడిగిన వెంటనే నిధులు కేటాయించిన ఘనత ఎంపీ కేశినేని నాని ది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కె శిల్ప, వైస్ ఎంపిపి బండి మల్లిఖార్జున్ రావు, నాయకులు పాటిబండ్ల హరి, కోదాటి రామకష్ణ , పరిటాల రాము తదితరులు పాల్గొన్నారు

సిసి రోడ్డు ప్రారంభిస్తున్న ఎంపి కేశినేని నాని, తదితరులు

సామినేనిని కలిసిన వీరయ్య, తదితరులు

వైసిపి జిల్లా ఉపాధ్యక్షులుగా వీరయ్య చౌదరి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: జగ్గయ్యపేట నియోజకవర్గం వేమవరం గ్రామ వైసిపి నాయకులు మాదల వీరయ్య చౌదరిని ఎన్టీఆర్ జిల్లా వైసిపి ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా శనివారం ప్రభుత్వవిప్ సామినేని ఉదయభానుని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం సామినేని ఉదయభాను అభినందనలు తెలిపారు.

జనసేన సెంట్రల్ ఆంధ్రా జోన్ కో - కన్వీనర్‌గా శ్రీకాంత్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: జనసేన సెంట్రల్ ఆంధ్రా జోన్ కో - కన్వీనర్‌గా కొండపల్లికి చెందిన జనసేన ఉమ్మడి కృష్ణా జిల్లా ఉపాధ్యక్షుడు బొలియశెట్టి శ్రీకాంత్ నియమితులయ్యారు. జనసేన ఉమ్మడి కృష్ణా జిల్లా ఉపాధ్యక్షుడిగా, వారాహి మీడియా కో - ఆర్డినేటర్‌గా పార్టీ బలోపేతానికి, పలు సేవా కార్యక్రమాల ద్వారా ఎంతో మందికి ఆపన్నహస్తం అందించిన శ్రీకాంత్ సేవలను గుర్తించిన పవన్ కళ్యాణ్ కో - కన్వీనర్ గా నియమించారు.

ఆలయ స్థలమార్పిడికి యత్నం

ప్రజాశక్తి - తిరువూరు : నూటయాభై సంవత్సరాల చరిత్ర కలిగిన తిరువూరు బస్టాండు సెంటర్‌లోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంపై కొందరు స్వార్థపూరిత ఆలోచన చేస్తూ స్థలం మార్పునకు యత్నిస్తున్నారని యాత్రిక బృంద సభ్యులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న ఆలయం రోడ్డుకంటే లోతట్టులో ఉండటంతో వర్షాకాలంలో నీరు గుడిలో చేరుతున్న కారణంగా పునర్నిర్మాణం చేయాలని గతంలో ప్రతి పాదించారు. ఇందుకు ఒక అభివృద్ధి కమిటీని కూడా ఏర్పాటు చేశారు. దేవాదాయ శాఖ అనుమతి కూడా ఇచ్చింది. ఇంతలో కొందరు వ్యక్తులు రంగప్రవేశం చేసి ఆలయ ధర్మకర్తల మండలికి సంబంధం లేకుండా ప్రైవేటు వ్యక్తులు దేవాదాయ శాఖపై ఒత్తిడి తెస్తూ తమ దుకాణాలకు శివాలయం వల్ల వాస్తు రీత్యా ఇబ్బంది కలుగుతోందని, ఎలాగైనా స్థలాన్ని మార్పుచేసి కట్టాలంటున్నారని చెబుతున్నారు. గ్రామసభ తీర్మానం చేయాలని దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు సభ ఏర్పాటు చేయగా దేవాలయ కమిటీ సభ్యులు హాజరు కాకపోవడంతో సభ వాయిదా పడింది.

పోచంపల్లిలో ఎన్ఎస్ఎస్ సేవలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలం లోని పోచంపల్లి గ్రామంలో గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ కళాశాల బాపట్ల విద్యార్థుల ఆధ్వర్యంలో శనివారం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 150 గేదెలు, దూడలు, ఆవులకు వైద్యసేవలు అందించారు. గాలికుంటు వ్యాధి టీకాలు, నట్టల నివారణ మందులు ఇచ్చారు. పశువైద్య అధికారి విశ్వజ రాజ్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ విజయ ప్రకాష్, కేవీకే పశువైద్యాధికారి జస్వంత రెడ్డి, విద్యార్థుల సహాయకులు, విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

బిసిల ద్రోహి జగన్ : దేవినేని ఉమా

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : సిఎం జగన్ బిసిల ద్రోహి అని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. రెడ్డిగూడెం మండల కేంద్రంలో జయహో బిసి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. బీసీలను రాజకీయంగా పైకి తెచ్చిన ఘనత ఎన్టీఆర్, చంద్రబాబుదేనని తెలిపారు. బీసీ కులాలకు జగన్ వెన్నుపోటు పొడిచారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 25 ఏళ్లుగా 34 శాతం బిసిలకున్న రిజర్వేషన్లను జగన్ అధికారంలోకి వచ్చాక 10శాతం కోత విధించారని తెలిపారు. ఆదివారం కొండపల్లి మున్సిపాలిటీలో జయహో బిసి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రకటించారు.

సహకార భవనం, గోడౌన్ ప్రారంభం

జగ్గయ్యపేట: రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటి చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రైతుల గుండెచప్పుడు అయ్యారని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. పట్టణంలోని కోదాడ రోడ్డులో 2.85 కోట్ల రూపాయలతో జగ్గయ్యపేట గోపాలకృష్ణ విశాల సహకార పరపతి సంఘం సర్దార్ సామినేని విశ్వనాథం సహకార నూతన భవనం, గోడౌన్ ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను, కేడీసీసీ బ్యాంక్ చైర్ పర్సన్ తాతినేని పద్మావతి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వ్యవసాయంతో పాటు సహకార రంగాలను అభివృద్ధి చేస్తూ రైతుల ముఖాల్లో చిరునవ్వు చూస్తున్నారన్నారు. రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి విత్తనం నుండి విక్రయం దాకా అన్ని రకాల సేవలను అందిస్తున్న ఏకైక రాష్ట్రం మనదే అన్నారు.

ధాన్యం కొనుగోలులో ఇబ్బందుల్లేకుండా చూడాలి

వినతిపత్రం అందజేస్తున్న సారథి

ఆర్‌డిఒకు ఎంఎల్‌ఎ సారథి వినతి

ప్రజాశక్తి-ఉయ్యూరు: ధాన్యం కొనుగోలుకు ఆఫ్లైన్ విధానం మార్చి ఆన్లైన్ విధానం ప్రవేశ పెట్టడం వల్ల రైతులు తీవ్ర అసౌకర్యానికి గురవ్వడమే కాకుండా రైతులు దోపిడీకి గురవుతున్నారని పెనమలూరు ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి ఆందోళన వ్యక్తంచేశారు. ధాన్యం కొనుగో లుకు ఆఫ్లైన్ విధానం అమలుచేసి రైతులను ఆదుకోవాలని కోరుతూ రైతులు, వైసీపీ నాయకులతో శనివారం ఉయ్యూరు ఆర్టీవో రాజును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఆన్లైన్ విధానం వల్ల రైస్ మిల్లర్లు ఆర్బీకే నిర్ధారించిన ధరకంటే రూ.300 నుంచి 400 వరకు తగ్గించి రైతులను దోచుకుంటున్నారని ఆరోపిం చారు. దగ్గరలో ఉన్న మిల్లులకు కాకుండా దూరప్రాంతాల్లో ఉన్న మిల్లులకు ధాన్యం తోలడం మూలంగా దిగుమతి సమయంలో తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని, దీ నికితోడు లారీలు, ట్రాక్టర్లు రెండు మూడు రోజులు నిలవ ఉండే పరిస్థితులు నెలకొన్నా యన్నారు. ఎఫ్సీఐ, నాన్ సార్టెక్ నిబంధనల ప్రకారం 25 శాతం నూకలు తీసుకోవటా నికి అనుమతులున్నా రాష్ట్రప్రభుప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం 15 శాతం నూకలు మాత్రమే అనుమతిస్తున్నందున 15 శాతం నూకలు దాటితో మిల్లర్లు ధర తగ్గిస్తున్నారని దీంతో రై తులు నష్టపోతున్నారని, కేంద్రప్రభుత్వ కంటే మెరుగైన నిబంధనలు పెట్టి రై తులకు మేలు కలిగేలా 25 శాతం నిబంధన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలన్నారు. ధాన్యం తోలిన రైతులకు రావలసిన డబ్బు వెంటనే చెల్లించాలని, జిల్లాలో ఉన్న చిన్న, మధ్యతరగతి, పెద్ద రైస్ మిల్లులకు దామాషా ప్రకారం వాటి సామార్థ్యాన్ని బట్టి ధాన్యం కేటాయించాల ని, తుఫాను కారణంగా మినుము పంట ఆలస్యంగా నాటడం వల్ల కుప్పలు నూర్చడం ఆలస్యం అవుతుందని ఈపరిస్థి తుల్లో మార్చి నెల తరువాత నూర్చే ధాన్యం కూడా కొనే విధంగా రైతులకు భరోసా కల్పించాలని కోరారు. క్షేత్రస్థాయిలో రైతులు పడుతున్న ఇబ్బందులు మంత్రులకు పట్టడం లేదని ఆరోపించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ప్రస్తుత పరిస్థితిపై రివ్యూ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు చైర్మన్ బి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

హారిక, రాములను సన్మానిస్తున్న సభ్యులు

తాగునీరు, గృహ నిర్మాణాలపై సమీక్ష

ప్రజాశక్తి-గూడూరు

గూడూరు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల పరిషత్ అధ్యక్షులు సంగా మధుసూదనరావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశము నిర్వహించారు.ఈ సమావేశానికి జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక, పెడన నియోజకవర్గ సమన్వయకర్త ఉప్పాల రాము ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాబోవు వేసవిని దష్టిలో పెట్టుకొని గ్రామాలలో తాగు నీటి సమస్య తలెత్తకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి చర్చించారు. గహ నిర్మాణాలపై సమీక్ష జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేట్ ఫైనాన్స్ డైరెక్టర్ కారుమంచి.కామేశ్వరరావు, గొరిపర్తి రవికుమార్ ,వైస్ ఎంపీపీ నేతల కుటుంబరావు, పిచ్చుక గంగాధర్, ఎంపీడీఓ సుబ్బారావు, తహసిల్దార్ విజయ్ ప్రసాద్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఉయ్యూరు

యువతలో దేశభక్తి కలిగించేలా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రేరణ కల్పించాలని ఉయ్యూరు పట్టణ ఎస్ఐ పి.వాసు అన్నారు. లయన్ క్లబ్ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే సందర్భంగా జయహో భారత్ పేరిట విద్యార్థులకు వివిధ అంశాల్లో నిర్వహించనున్న పోటీలకు సంబంధించిన కార్యక్రమ పోస్టర్‌ను శనివారం ఆయన ఆవిష్కరించారు. ఈస ందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశ భక్తి ప్రేరణకు లయన్స్ క్లబ్ వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ఎండి ఇస్మాయిల్, కార్యదర్శి నల్లా శ్రీనివాస్, ట్రెజరర్ వూర కిషోర్‌కుమార్, దినవహి ప్రసాద్, అబ్దుల్ హసన్ పాల్గొన్నారు.

నెలాఖరుకు టిడ్కో గృహాలు పంపిణీ

చైర్మన్ ప్రసన్నకుమార్

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: నెలాఖరుకు మచిలీపట్నంలో 1300 మంది లబ్ధిదారులకు టిడ్కో గృహాలు అందించనున్నట్లు టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్ తెలిపారు. శనివారం మచిలీపట్నంలోని టిడ్కో గృహ సముదాయాలను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చెయ్యాలనే దిశగా ఈ నెల చివరి వారంలో మచిలీపట్నంలో మునిసిపల్ శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్, ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య నాని తదితరుల చేతుల మీదుగా జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సంబంధిత అధికారులు అందరూ కలిసి పని చేయాలని, ప్రభుత్వం చేపట్టిన లక్ష్య సాధనలో క్రియాశీలక పాత్ర పోషించాలని అధికారులను కోరారు.

గృహాలను పరిశీలిస్తున్న ప్రసన్నకుమార్

కాల్వలకు నీటిని విడుదల చేయండి

కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మణస్వామి

ప్రజాశక్తి-ఉంగుటూరు: అపరాల పైరుకు పురుగుమందుల పిచికారి చేయడానికి కూడా నీరు లేక రైతులు నానా అవస్థలు పడుతున్నారని కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు టీవీ లక్ష్మణస్వామి ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ తుపాను కారణంగా వరి పైరు నీటమునగడంతో రెండో పంటగా మినుము, పెసర అదును దాటాక వేయడంతో పైరు మొక్కలు పీలగా బలహీనంగా రావడంతో దీనిని నిలువరించడానికి భూమి తడిపితే మొక్క వేపుగా, దఢంగా పెరగడానికి అవకాశం ఉంటుందని చేను తడపాలనే ఆత్రుతలో రైతులు నీటి కోసం ఎదురుచూసి అలిసిపోయారన్నారు. కనీసం ఉన్న పైరునైనా కాపాడుకోవాలంటే తగిన పద్ధతుల్లో మందులు పిచికారి చేయవలసి ఉందని దానికి కావలసిన నీరు అందుబాటులో లేక కిలోమీటర్ల దూరం నుండి నీటిని కూలీల ద్వారా మోహించి డ్రమ్ములు నింపుకొని మరుసటి రోజు మందు పిచికారి చేయవలసి వస్తుంది అన్నారు. ఈ పరిస్థితులకు కారణం నీరు లేకపోవడమేనని ఇప్పటికే మొక్క పీలగా రావడం మొదటి పంట నీట మునిగి ధాన్యం అమ్మకాలలో అవస్థలు పడుతున్నారని మూలిగే నక్క పై తాటిపండు పడిన చందంగా ఈ నీటి సమస్య వల్ల రైతులపై మరింతగా ఆర్థిక భారం మోపబడుతుందని అన్నారు. ఈ పరిస్థితులను అధికారులు ప్రభుత్వం గమనించి తక్షణమే కాలువలకు నీటిని విడుదల చేయాలని లేనియెడల రైతులను కూడగట్టి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సలీం రెడ్డియ్య పాల్గొన్నారు.

ముగిసిన క్రీడా పోటీలు

ప్రజాశక్తి-ఉయ్యూరు: ఏజిఅంర్‌ఎస్‌ఎస్ కళాశాల ఆవరణలో రెండు రోజులపాటు జరిగిన కృష్ణా విశ్వవిద్యా లయం 12వ అంతర్కళాశాలల క్రాస్ కంట్రీ పోటీలు శనివారం ముగిసాయి. చివరి రోజు జరిగిన పోటీల్లో మహిళా విభాగంలో ఏజిఅంర్‌ఎస్‌ఎస్ కళాశాల ప్రథమ, విజ యవాడ ఎస్‌ఎంఎస్ కళాశాల ద్వితీయ, గుడివాడ ఏఎన్‌ఆర్ కళాశాల జట్టు తతీయ స్థానం గెలుచుకున్నాయి. పురుషుల విభాగంలో విజయవాడ ఎస్‌ఆర్‌ఆర్‌అండ్ సీవీఆర్ కళాశాల ప్రథమ, ఏజీఅంర్ ఎస్జీఎస్ కళాశాల ద్వితీయ, ఏఎన్‌ఆర్ కళాశాల తతీయ స్థానాలు సాధించాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమంలో ఏజీ అంర్‌ఎస్‌ఎస్ కళాశాల ప్రిన్సిపాల్ వి శ్రీరామ్ ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. క్రీడా భివద్ధికి విశ్వవిద్యాలయం కల్పిస్తున్న అవకాశాలు సద్వినియోగం చేసుకుని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పేరు ప్రఖ్యాతులు గడించాలన్నారు. కళాశాల ప్రత్యేక అధికారి సత్యనారాయణ, జూనియర్ కళాశాల డైరెక్టర్ వినయ్‌కుమార్, వ్యాయామ అధ్యాపకులు బాలకృష్ణ, చంద్రబాబు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్యశిబిరం

ప్రజాశక్తి-చల్లపల్లి: లయన్స్ క్లబ్ సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమని ఎంపీడీఓ చేకు చిన్న రాట్నాలు అన్నారు శనివారం చల్లపల్లి లయన్స్ క్లబ్ కార్యాలయంలో వంశీ హార్ట్ కేర్ సెంటర్, హెచ్‌సిజి కేన్సర్ సెంటర్ వారిచే ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో డాక్టర్ ఎం.గోపీచంద్, డాక్టర్ కే.వంశీకష్ణ, డాక్టర్ కీర్తిక రావెళ్ల, డాక్టర్ తుంగల పవన్ కుమార్ రోగులకు ప్రొస్టేట్ గ్రంధి పరీక్షలు, గర్భసంచి కాన్సర్ పరీక్షలు, కేన్సర్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ చల్లపల్లి శాఖ అధ్యక్షులు మోపిదేవి వెంకటేశ్వరరావు, కార్యదర్శి రాయపాటి రాధాకష్ణ, ప్రతినిధులు జిల్లా నాయకులు నర్రా సాయిబాబు, క్లబ్ మాజీ అధ్యక్షులు ముమ్మనేని రాజకుమార్, తగిరిశ సాంబశివరావు, ఏ.ఎల్.ఆర్.కే ప్రసాద్, ఎస్.జీ.ఏ బాషా, సభ్యులు ఎంవి కృష్ణారావు పాల్గొన్నారు.

సత్యసాయి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-గుడివాడ : టిఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు నిమ్మగడ్డ సత్యసాయి పుట్టినరోజు వేడుకలు వెనిగండ్ల రాము కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గుడివాడ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వెనిగండ్ల రాము హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టిడపి నాయకులు గుత్తా చంటి, దేవరపల్లి కోటి, ఉపేంద్ర, సురేంద్ర, సూరిబాబు, వీరవరపు వంశీ, పాపారావు, భాను, ఎల్లయ్య, నితీష్, నారగాని వంశీ, శివ, జాన్ తదితరులు పాల్గొన్నారు.

తానాకు వీరవల్లి గ్రామస్తుల ఎన్నిక

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్: అమెరికాలో అతిపెద్ద తెలుగు సంఘమైన తానా (ఉత్తర అమెరికా తెలుగు సంఘం) కార్యదర్శిగా రాజా కసుకుర్తి, సంయుక్త కార్యదర్శిగా వెంకట్ కోగంటి ఎన్నికవడం కృష్ణాజిల్లాకే గర్వకారణమని ఆళ్ల గోపాలకష్ణ, గుండపనేని ఉమావరప్రసాద్ తదితర టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికైన వారికి శనివారం ఫోన్ ద్వారా అభినందనలు తెలియజేస్తూ తెలుగుప్రజలకు సేవలను మరింత విస్తతం చేయాలని సూచించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన ఎన్నికల్లో సేవాగుణం కలిగిన వీరవల్లికి చెందిన రైతు బిడ్డ కసుకుర్తి రాజా, కంచికచర్ల మండలం చెవిటికల్లు గ్రామానికి చెందిన వెంకట్ కోగంటి అత్యధిక మెజార్టీతో గెలుపొందడం అభినందనీయమన్నారు. తానాలో వివిధ పదవులను నిర్వహిస్తూ అందరినీ కలుపుకుని రెండు తెలుగురాష్ట్రాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు కమ్యూనిటీ కోఆర్డినేటర్గా అమెరికాలోని తెలుగు విద్యార్థులకు సహకారం అందిచడం అభినందనీయమన్నారు. రంగన్నగూడెం సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎంపీటీసీ పుసులూరి లక్ష్మీనారాయణ, మొవ్వా శ్రీనివాసరావు, తుమ్మల ధవరధరామయ్య తదితరులు అభినందనలు తెలిపారు.

ఉచిత కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: స్థానిక లయన్స్ సేవా భవనం నందు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత కంటి వైద్య పరీక్ష శిబిరాన్ని నిర్వహించినట్లు క్లబ్ అధ్యక్షులు బొర్రా నాగేశ్వరరావు తెలిపారు. ఈ శిబిరంలో 12 మందికి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ వైపిసి ప్రసాద్, లయన్ సూరపనేని పరంధామయ్య, లయన్ జంగం మోహన్‌రావు, కార్యదర్శి చలసాని శ్రీధర్ పాల్గొన్నారు.

ఎంపి కేశినేని నానికి ఘన స్వాగతం

కేశినేనికి స్వాగతం పలుకుతున్న నాయకులు

ప్రజాశక్తి - కంచికచర్ల : టిడిపిని వీడి ఇటీవల ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి సమక్షంలో వైసిపిలోకి చేరి తొలిసారిగా కంచిక చర్ల మండలానికి వచ్చిన విజయవాడ ఎంపి కేశినేని నానికి వైసిపి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. శనివారం ఎంపి కేశినేని నాని, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్‌తో కలిసి విజయవాడ నుండి కంచికచర్ల మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు హాజరయ్యారు. విజయవాడ నుండి వస్తున్న ఎంపీ కేశినేని నానికి కంచికచర్ల మండలం పరిటాల సమీపంలో బైపాస్ రోడ్డు వద్ద నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు ఆధ్వర్యంలో కంచికచర్ల పట్టణ వైసిపి అధ్యక్షుడు, ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు తదితరులు ఘన స్వాగతం పలికి నానికి గజమాల వేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ ఛైర్మన్ మాడుగుల శంకర్, నాయకులు మార్త శ్రీనివాస్, పొన్నపూల శ్రీనివాస్ పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న మంత్రి విశ్వరూప్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్ర కీలాద్రి దుర్గ మ్మను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వ రూప్ దంపతులు శనివారం దుర్గమ్మను దర్శిచుకున్నారు. వీరికి ఆలయ ఇఒ కె.ఎస్.రామరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వీరికి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

నారా లోకేష్‌ను కలిసిన బుద్ధా వెంకన్న

ప్రజాశక్తి - వన్‌టౌన్ : టిడిపి మాజీ ఎంఎల్‌సి బుద్ధ వెంకన్న శనివారం ఉండవల్లిలో నారా చంద్ర బాబు నాయుడు నివాసం లో జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. అరగంటసేపు బెజవాడ రాజకీయాలపై చర్చించుకున్నారు. లోకేష్‌ను కలిసిన వారిలో కాండ్రేగుల రవీంద్ర ఉన్నారు.

వైసిపివి మోసపూరిత వాగ్దానాలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఆంధ్రప్రదేశ్ 2019 ముందు ఎలా వుందో నేడు ఎలా వుందో అభివృద్ధి పక్కన పెట్టి సర్వ నాశనం చేసిన ఘనత వైసిపిదేనని టిడిపి రాష్ట్ర కార్యదర్శి సాదర బోయిన ఏడుకొండలు అన్నారు. శనివారం ఉదయం మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తారు. విద్యుత్ ఛార్జీలను 9సార్లు పెంచారని, నాలుగున్నర సంవత్సరాల్లో జాబ్ కేలండర్ ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. పెట్రోల్ డీజిల్ ధరల పెరుగుదల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో కృష్ణా జిల్లాలో వైసిపి సమాధి అయ్యే పరిస్థితి వచ్చిందన్నారు.

కంచికచర్లలో 'జయహో బిసి'

ప్రజాశక్తి - కంచికచర్ల : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బీసీల ద్రోహి అని నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆరోపించారు. టిడిపిమండల అధ్యక్షులు కోగంటి బాబు ఆధ్వర్యంలో స్థానిక టిడిపీ కార్యాలయంలో శనివారం జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ తంగిరాల సౌమ్య విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిసిలను ఆర్థికంగా పైకి తెచ్చిన ఘనత ఎన్టీఆర్, చంద్రబాబునాయుడు దేనని తెలిపారు. రాష్ట్రబీసీ ఫెడరేషన్ ఛైర్మన్ వీరంకి గురుమూర్తి మాట్లాడుతూ ఆనాడు చంద్రబాబు నాయుడు బిసి కార్పొరేషన్ ద్వారా ఎందుకో చేయూతనిచ్చారని నేడు ఈ జగన్ బిసికార్పొరేషన్లను నిర్వీర్యం చేసిన ఘనత ఈ ముఖ్యమంత్రి దక్కిందన్నారు.

రాస్తారోకోలతో అంగన్వాడీల నిరసన

ప్రజాశక్తి - నందిగామ : అంగన్వాడీ కార్యకర్తల ఉద్యమం నందిగామలో శనివారం ఉద్రిక్తకతకు దారి తీసింది. నందిగామ ఆర్‌డిఒ కార్యాలయం నుండి నిరసన ప్రదర్శనతో రైతుపేట లక్ష్మీప్రసన్న థియేటర్ వద్ద జాతీయ రహదారిపై బైఠాయించి, అంగన్వాడీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాస్తారోకో నిర్వహించారు. 65వ నెంబర్ జాతీయ రహదారి అంబారుపేట బైపాస్ రోడ్డు వద్దకు వెళ్లి ట్రాఫిక్కును ఆపడానికి అంగన్వాడీ కార్మికుల ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. రోప్ ద్వారా అంగన్వాడీ కార్యకర్తలను ముందుకు సాగనివ్వకుండా తాడులు వేసి అడ్డుకున్నారు.పోలీసులకు, అంగన్వాడీ కార్మికుల మధ్య తోపులాట జరిగింది. పెద్ద ఎత్తున మహిళలు రోప్‌ను దాటుకుంటూ పోలీసులను సైతం నెట్టుకుంటూ నిరసన చేశారు. సిఐ హనీష్, సిఐటియు నాయకులతో సిఐటియు జిల్లా కార్యదర్శి కట్టారపు గోపాల్‌తో పోలీసులు వాగ్వివాదానికి దిగారు. నందిగామ కెఎంఆర్ హాస్పటల్ వరకు అంగన్వాడీల రాస్తారోకో కొనసాగింది. పోలీసుల కోరిక మేరకు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సయ్యద్ ఖాసిం, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు లాల్మహమ్మద్ గౌస్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్, జంగా దమోదర్, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ సీనియర్ నందిగామ ప్రాజెక్టు కార్యదర్శి కోల్లి సరళ, తదితరులు పాల్గొన్నారు. **మైలవరం :** ప్రభుత్వ బెదిరింపులకు అంగన్వాడీలు భయపడే ప్రసక్తే లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పివి.ఆంజనేయులు అన్నారు. స్థానిక బోసు బొమ్మ సెంటర్‌లో రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ స్కీం వర్కర్లుగా పని చేసే వారిపై అస్మా చట్టాన్ని ప్రయోగించడం దుర్మార్గమన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శులు సిహెచ్.సుధాకర్, మహేష్, సిఐటియు జి.కొండూరు మండల కార్యదర్శి బాలకృష్ణ, రైతు సంఘం నాయకులు వజ్రాల వెంకటరెడ్డి, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు పుష్ప కుమారి, సెక్టార్ లీడర్స్ నిర్మల పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** అంగన్వాడీలకు మద్దతుగా పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద సిఐటియు, ఎఐటియుసి నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ర్యాలీగా వెళ్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు మండల గౌరవ అధ్యక్షులు సోమోజు నాగమణి, ఎఐటియుసి నాయకులు న్యాయవాది జోనేబోయిన శ్రీనివాసరావు మాట్లాడారు. మద్దతుగా సిఐటియు, ఏఐటీయూసీ, మహిళా సంఘం, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఆవాజ్, రైతు సంఘం, కౌలు రైతు సంఘాలు సైతం అంగన్వాడీలకు మద్దతుగా నిలిచాయన్నారు. ప్రజా సంఘాల నాయకులు బి రాము, షేక్ గౌస్ మియా, అంగన్వాడీ ప్రాజెక్టు యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు అంజమ్మ, మధుకుమారి పాల్గొన్నారు. **పెనుగంచిప్రోలు :** పాత సినిమా హాల్ సెంటర్‌లో సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వల్లభ దాసు గురవయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు దారా నాగేశ్వరరావు సిపిఐ నాయకులు కటారపు కన్నయ్య వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పిడిమర్తి బాబు రైతు సంఘం నాయకులు ఎరబ్రోలు రామారావు డప్పు కళాకారుడు వెంకయ్య అంగన్వాడీ కార్యకర్తలు కార్మికులు తదితరులు పాల్గొన్నారు. **తిరువూరు :** అంగన్వాడీల సమ్మెకు మద్దతుగా సిపిఎం ప్రజా సం ఘాల, సిపిఐ ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు తిరువూరు బోసుబొమ్మ బస్‌స్టాప్ సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు తిరువూరు, ఏ కొండూరు మండల కార్యదర్సులు బి. వెంకటేశ్వరరావు, జెట్టి వెంక టేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షు లు వి.నాగరాజు, లాయర్ల సంఘం(ఐలు) నాయకులు మేకల నాగేంద్రప్రసాద్ పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం:** ఇబ్రహీంపట్నం రింగ్ సిఐటియు ఆధ్వర్యంలో సెంటర్లో నిరసన చేపట్టారు. పోలీసుల ఆంక్షలు - నాలుగు అంచుల భద్రత నడుమ రింగ్ సెంటర్‌లో– పోలీసుల పహారా నడుమ అంగన్వాడీ కార్యకర్తలు సిఐటియు నాయకులు కొద్దిసేపు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మహేష్ మాట్లాడారు.

మైలవరంలో రాస్తారోకో

నందిగామలో రాస్తారోకో (ఇన్‌సెట్లో) అడ్డుకుంటున్న పోలీసులు

ఇబ్రహీంపట్నంలో ఆందోళన

జగ్గయ్యపేటలో

పెనుగంచిప్రోలులో రాస్తారోకో

తిరువూరులో...

ఉరుసు మహోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సయ్యద్ షాబుఖారి దర్గాలో జరుగనున్న 427వ ఉరుసు మహోత్సవాలు శనివారం ప్రారంభం అయ్యాయి. 3 రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిపేలా ఏర్పాట్లు చేశారు. ఈ ఉరుసు మహోత్సవానికి దర్గాలోకి వెళ్ళడానికి ఐరన్ బ్రిడ్జి కాకుండా కింద నుంచి దారి ఏర్పాటు చేశారు. దీంతో యాత్రికులు పెరిగే అవకాశం ఉంది. శనివారం కొండపల్లిలోని సయ్యద్ షాబుఖారి దర్గాను ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి అంజాద్ బాషా సందర్శించారు. ఆయనకు ముస్లిం మతగురువు అల్తాఫ్ రాజా, దర్గా కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషాకు గుర్రంపై దర్గా ప్రాంగణంలోకి నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దర్గాలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఎంతో ఘన చరిత్ర కలిగిన దర్గా ప్రసిద్ధి చెందిన సయ్యద్ షాబుఖారి దర్గాలో జరుగనున్న 427వ ఉరుసు మహోత్సవాలకు రావడం ఆనందంగా ఉందన్నారు. సిఎం జగన్ చొరవతో వద్దులు సైతం దర్గాలోకి వెళ్ళడానికి వీలుగా తాత్కాలిక దారి ఏర్పాటు చేయడం ఆనందించదగ్గ విషయమన్నారు. ప్రస్తుతం తాత్కాలికంగా ఏర్పాటు చేసిన దారిని శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేయడానికి కషి చేస్తామన్నారు. ఉరుసు మహోత్సవాల ఏర్పాట్లను ఇబ్రహీంపట్నం సిఐ సత్యనారాయణ పరిశీలించారు. సిఐ చేతుల మీద మదర్సా పిల్లలకు వస్త్రాలందజేశారు. ఇబ్రహీంపట్నం ఎస్ఐ విజయలక్ష్మి పాల్గొన్నారు.

దుస్తులందజేస్తున్న సిఐ

ఉరుసు ఉత్సవాల్లో పాల్గొన్న డిప్యూటీ సిఎం అజాద్, అల్తాఫ్ రాజా, తదితరులు

పార్కు సెక్షన్ కార్మికులకు రూ. 21 వేల వేతనం ఇవ్వాలి

మంచినీటి సమస్యను సత్యబాబు దృష్టికి తీసుకువస్తున్న 50వ డివిజన్ వాసులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విఎంసిలో ఏళ్ళ తరబడి పనిచేస్తున్న పార్క్ సెక్షన్ కార్మికులకు రూ.21 వేలు వేతనం చేసే విధంగా ప్రభుత్వం కషి చేయాలని సిఐటియు పశ్చిమ సిటీ కార్యదర్శి, 50వ డివిజన్ సిపిఎం కార్పొరేటర్ బోయి సత్యబాబు డిమాండ్ చేశారు. వన్‌టౌన్‌లోని గాంధీ పార్క్‌లో కార్మికుల జనరల్ బాడీ సమావేశం శనివారం జరిగింది. సత్యబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. ఇటీవల విఎంసి కార్మికులు చేసిన సమ్మె నేపథ్యంలో జిఓను వెంటనే అమలు చేయాలన్నారు. అలాగే 50వ డివిజన్‌లో మంచినీటి ఇబ్బందుల్ని పరిష్కరించాలని స్థానిక ప్రజలు కార్పొరేటర్ సత్యబాబు దృష్టికి తీసుకువచ్చిన నేపథ్యంలో అధికారులతో సమస్యను పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు.

క్వారీ గోతిలో పడి బాలుడు మృతి

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం: ఆడుకోవడానికి వెళ్లిన బాలుడు క్వారీ గుంతలో పడి మతి చెందిన ఘటన శనివారం చోటుచేసుకుంది. కొండపల్లి శ్రామిక నగర్ (కొత్తగేటు)కు చెందిన బాలుడు శుక్రవారం నుండి కనిపించకపోవడంతో తల్లిదండ్రులు చుట్టుపక్కల వెతకగా శనివారం క్వారీ గుంతలో విగతజీవిగా పడిఉన్నాడు. కొత్తగేటుకు చెందిన గోపి కుమారుడైన నాగ వెంకట సాయి (6) సంక్రాంతి సెలవులు కావడంతో మూతబడిన క్రషర్ వద్ద ఆడుకుంటున్నాడు. అక్కడ ఇరుక్కుపోయిన గాలిపటాన్ని బయటికి తీస్తుండటంతో పక్కనే ఉన్న క్వారీ గుంతలో పడి మృతి చెందాడు. క్వారీ గుంతలు నిర్లక్ష్యంగా తవ్వి వదిలేయడంతోనే ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు మండిపడుతున్నారు.

ఎస్‌సి, ఎస్‌టి పథకాలను రద్దు చేసిన ప్రభుత్వం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఎస్‌సి, ఎస్‌టిలకు 23 పథకాలు రద్దు చేసిన దళిత ద్రోహి సిఎం జగన్ అని జనసేన పశ్చిమ ఇన్‌ఛార్జి పోతిన మహేష్ మండిపడ్డారు. శనివారం తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ దళితులను జగన్మోహన్ రెడ్డి కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకున్నారని, ఈ విషయం ఎస్సీ ,ఎస్టీ ప్రజలు గమనించారని, రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి వారి నుండి చావు దెబ్బ తప్పదని అన్నారు. సమావేశంలో సోమీ గోవింద్, సయ్యద్ ముబీనా, బంది చౌడే శ్రీను, పైలా పవన్, దాసిన జగదీష్, కొరగంజి సాంబ, పిల్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు మద్దతుగా రాస్తారోకోలు

పలుచోట్ల కార్మిక, ప్రజాసంఘాల నాయకులు అరెస్టు

సమస్యలు పరిష్కరించాలని కృష్ణాజిల్లాలో అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె శనివారం నాటికి 40వ రోజుకు చేరుకుంది. ప్రభుత్వం సమస్యల పరిష్కారం పట్ల సానుకూలంగా స్పందించకపోవడం పట్ల అంగన్‌వాడీలకు మద్దతుగా కార్మిక, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకోలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నేతలను పోలీసులు అరెస్టు చేశారు.

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): అంగనవాడీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియుసి, ఎఐటియుసి, ఐఎన్‌టియుసి, ఎఐఎఫ్‌టియు న్యూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మచిలీపట్నం రేవతి సెంటర్‌లో శనివారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు అమలు చేయాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాడ్యుటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా నాయకులు లింగం పిలిఫ్, సిఐటియు జిల్లా కోశాధికారి బూర సుబ్రహ్మణ్యం, మచిలీపట్నం మండల కార్యదర్శి సిహెచ్.జయరావు, కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శీలం నారాయణరావు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రాజేష్, ఏఐఎఫ్టీయూ న్యూ జిల్లా నాయకులు బి.వెంకట్రామయ్య, కాంగ్రెస్ పార్టీ మచిలీపట్నం టౌన్ ఇంచార్జి కే చంద్రశేఖర్, సిపిఐ జిల్లా నాయకులు ఎం రామారావు, సిపిఎం సీనియర్ నాయకులు కే శర్మ, జనసేన పార్టీ మచిలీపట్నం కార్యదర్శి జి రాజు, కెవిపిఎస్ మచిలీపట్నం అధ్యక్షులు ఎంఎ బెనర్జీ, బాబురావు, బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎండి యూనస్, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు పి నాగయ్య, ఐద్వా అధ్యక్షులు సిహెచ్.విజయలక్ష్మి, కార్యదర్శి కె.సుజాత తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు ధర్నా చౌక్‌లో అంగన్‌వాడీల సమ్మె శిబిరాన్ని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆలిండియా ఉపాధ్యక్షురాలు ఎస్.వరలక్ష్మి సందర్శించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సహనాన్ని పరీక్షించకుండా వారికిచ్చిన హామీ మేరకు వారి న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించాలని లేదంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మూడు సంవత్సరాలుగా అనేక మార్లు ప్రభుత్వానికి అనేక రూపాల్లో విజ్ఞప్తులు చేశారని అయిన ప్రభుత్వం నుండి సానుకూల స్పందన రాకపోవడంతో చివరి అస్త్రంగా సమ్మె నోటీసు ఇచ్చి అంగన్వాడిలు సమ్మెలోకి వచ్చారని గుర్తు చేశారు.

అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు కొడాలి శర్మ, ఐద్వా జిల్లా కార్యదర్శి వి.జ్యోతి, యునియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రమాదేవి, మచిలీపట్నం సెక్టార్ అధ్యక్ష, కార్యదర్శులు నాంచారమ్మ, పి.రెజీనా రాణి, కె.లక్ష్మి, సుజాత, సౌజన్య, విటలేశ్వరి తదితరులు పాల్గొన్నారు. **చల్లపల్లి:** చల్లపల్లి బస్టాండ్ సెంటరులో అంగన్‌వాడీలకు మద్దతుగా రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి యాద్దనపూడి మధు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మర్రాపు పోలీనాయుడు, సీఐటీయూ మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా, వెనిగళ్ల వసంతరావు, కోడూరు, మోపిదేవి సిపిఎం మండల కార్యదర్సులు పి.మోహనరావు, బి.అదిశేషు, వ్యవసాయకార్మిక సంఘం మండల కార్యదర్శి బి.కోటేశ్వరావు, టీడీపీ మండల కార్యదర్శి మోర్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు. **గన్నవరం:** ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వీనస్ సెంటర్లో జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. రహదారిపై పెద్ద ఎత్తున ట్రాఫిక్ స్తంభించిపోయింది. సమాచారం అందుకున్న గన్నవరం సిఐ కనకారావు తన సిబ్బందితో చేరుకుని సిఐటియు నాయకులు వై.నరసింహారావు, బేత శ్రీనివాసరావు, అజ్మీరా వెంకటేశ్వరరావు, నల్లి ఆంజనేయులు, మల్లంపల్లి ఆంజనేయులును బలవంతంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లారు. కొద్దిసేపటికి నాయకులను వ్యక్తిగత పూచీకత్తుపై పోలీసులు విడుదల చేశారు. **కంకిపాడు :** కంకిపాడులో సమ్మె శిబిరాన్ని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆలిండియా ఉపాధ్యక్షురాలు ఎస్.వరలక్ష్మి సందర్శించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రమాదేవి, రేవతి, నళినికుమారి, విజయలక్ష్మి, మీరాభి, కాళేశ్వరి, హస్నాభి తదితరులు పాల్గొన్నారు. **ఉయ్యూరు:** ఉయ్యూరు సెంటర్లో ప్రజా సంఘాల నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే శివ నాగేంద్రం, ఐద్వా జిల్లా కార్యదర్శి జ్యోతి, సిఐటియు నాయకులు బి రాజేష్, టి నరేష్, ఒడుగు గంగాధర్‌రావు, రైతు సంఘం నాయకులు అన్నె సుబ్బారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సీలం ప్రకాష్‌రావు, బి కీర్తి, పి దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **గుడివాడ రూరల్:** అంగన్‌వాడీలకు మద్దతుగా ప్రజ సంఘాల నాయకులు రాస్తారోకో కార్యక్రమం చేపట్టారు. తొలుత గుడివాడ సిపిఎం కార్యాలయం నుంచి ర్యాలీగా ఫ్లైఓవర్ దగ్గరకు చేరుకుని విజయవాడ రోడ్డుపై బైటాయించారు. అంగన్‌వాడిల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం కళ్ల తెరవాలని నినాదాలు చేశారు. రోడ్డు పై రాకపోకలు స్తంభించడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. నాయకులను అరెస్టు చేసి టూటౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వారిపై 151 సిఆర్‌పిసి సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. మధ్యాహ్నం రెండు గంటల వరకు స్టేషన్‌లోనే ఉంచారు. వారికి భోజన సదుపాయం కూడా కల్పించలేదు. విషయం తెలుసుకున్న అంగన్‌వాడీ ఆలిండియా కార్యదర్శి వరలక్ష్మి పోలీస్‌స్టేషన్ వద్దకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ రవి, ఉపాధ్యక్షులు ఆర్‌సిపి రెడ్డి, పట్టణ కార్యదర్శి టి.లక్ష్మణరావు, కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పవన్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సమీర్, మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శులు జిఎన్ఎస్ కుమారి, పి.రజని, మరియు వీరమ్మ, అరుణ, వెంకటేశ్వరరావు వేశిపోగు యేషయ్య, వెంకటేశ్వరరావు, ప్రభుదాసు, గూడపాటి ప్రకాశ్, సత్యనారాయణ, గీత, వాణి, త్రివేణి, కుమారి, అమ్మాజి తదితరులు పాల్గొన్నారు. **అవనిగడ్డ:** అంగన్‌వాడీల సమ్మెకు టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, బండే రాఘవ, బచ్చు రఘునాథ్, మండలి రామ్మోహన్రావు తదితరులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం.పోలినాయుడు, కరిముల్లా, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బండి ఆదిశేషు, నిర్మల, జ్యోతి, నాగమణి పాల్గొన్నారు.

మచిలీపట్నంలో...

గుడివాడలో...

చల్లపల్లిలో...

కంకిపాడులో...

ఉయ్యూరులో...

అవనిగడ్డలో...

రాష్ట్రస్థాయిలో సత్తా చాటిన కనకదుర్గ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: విశాఖపట్నం కేంద్రంగా మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలు జనవరి 6, 7 తేదీలలో క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కష్ణాజిల్లా మచిలీపట్నం బచ్చుపేట ప్రాంతానికి చెందిన మహిళ కనకదుర్గ వివిధ ఆటల పోటీలలో మొదటి స్థానంలో నిలచి మూడు గోల్డ్ మెడల్స్ సాధించారు. 100 మీటర్ల రన్నింగ్ రేసులో గోల్డ్ మెడల్, జావెలిన్ త్రో పోటీ నందు గోల్డ్ మెడల్, 100 మీటర్ల హార్డెస్ గోల్డ్ మోడల్ పొందారు. రాష్ట్రస్థాయిలో మూడు విభాగాలలో కష్ణా జిల్లా ను మొదటి స్థానంలో నిలిపి విజేతగా నిలిచారు. అంతేకాక జాతీయస్థాయిలో జరిగే పోటీలకు మచిలీపట్నం ప్రాంతానికి చెందిన కనకదుర్గ ఎంపిక కావడం విశేషం గా నిలచింది. గతంలో జాతీయస్థాయిలో పోటీలలో గెలిచి ఇంటర్నేషనల్ పోటీలకు ఎంపిక కాబడ్డారు. విజేతగా నిలిచిన కనకదుర్గ భర్త సత్తార్ కష్ణాజిల్లా పోలీస్ శాఖ ఆర్ పేట పోలీస్ స్టేషన్ నందు హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. భర్త కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో మరింత ఉత్సాహంతో జాతీయస్థాయిలో విజేతగా నిలిచి కృష్ణాజిల్లా పేరు ప్రతిష్టలు దేశవ్యాప్తంగా తీసుకువస్తానని మీడియాకి తెలిపారు.

ప్రతిఒక్కరూ రోడ్డు నియమాలు పాటించాలి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: 35 వ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా బందరు సబ్ డివిజన్ పోలీస్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ జాషువా ఐపిఎస్ ఆదేశాల మేరకు బందరు డిఎస్పీ యు.నాగరాజు పర్యవేక్షణలో వాహనదారులకు బందరు తాలూకా ఇన్స్పెక్టర్ హబీబ్ భాషా, ఆర్ పేట ఇన్స్పెక్టర్ శ్రీనివాస యాద వ్,చిలకలపూడి ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్,అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులు అందరూ, రోడ్డు భద్రత పట్ల అవగాహన కలిగి ఉండాలని, ట్రాఫిక్ రూల్స్ పాటించి, తక్కువ వేగంతో వాహనాలలో ప్రయాణించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని, రోడ్డు ప్రమాదాల వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని, వ్యక్తులను కోల్పోవడమే కాకుండా, కుటుంబాలు ఆర్థికంగానూ,సామాజిక గాను వెనుకబడటానికి రోడ్డు ప్రమాదాలు కారణమవుతున్నాయని తెలిపారు.18 సంవత్సరాల లోపు మైనర్లకు వాహనాలు ఇస్తే వారు ఏదైనా ప్రమాదం చేస్తే సదరు యజమానిపై కూడా కేసు నమోదు చేయడం జరుగుతుందని మరియు మద్యం తాగి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకో రాదని, అవగాహన కల్పించారు, అనంతరం జాతీయ రహదారిపై ప్రమాదాలు ఎక్కువగా జరిగేందుకు అవకాశాలు ఉన్నా బ్లాక్ స్పాట్ లను గుర్తించి జిబ్రా కాసింగ్ లైన్లు, వేగ నిరోధకాలు వేయడానికి చర్యలు తీసుకొని, వాహనదారులకు అర్థమయ్యే రీతిలో ట్రాఫిక్ చిహ్నాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పెడన ఎస్సై రవిచంద్ర కుమార్, గూడూరు ఎస్సై సురేష్ కుమార్, ట్రాఫిక్ ఎస్ఐ మరియు అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సోనీ ప్రియా ,గవర్నమెంట్ వైద్యశాల డాక్టర్ బాలసుబ్రమణ్యం తదితర అధికారులు పాల్గొన్నారు.

టిడిపి గూటికి తిరువూరు ఎంఎల్‌ఎ?

(మొదటి పేజీ తరువాయి)

వేశారు. అన్యాయం, అవమానం జరిగిన తర్వాత ఆ పార్టీలో కొనసాగలేనని తన సన్నిహితుల వద్ద వాపోయినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో రక్షణ నిధి త్వరలోనే చంద్రబాబును కలిసి టిడిపిలో చేరాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. తిరిగి తిరువూరు నుంచే టిడిపి అభ్యర్థిగా 2024 ఎన్నికల్లో పోటీ చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు సమాచారం.

ఎంఎల్‌ఎగా రెండు పర్యాయాలు

2014, 2019 ఎన్నికల్లో కొక్కిలిగడ్డ రక్షణ నిధి తిరువూరు నియోజక వర్గం నుంచి వైసిపి అభ్యర్థిగా గెలుపొందారు. 2014లో తన సమీప టిడిపి ప్రత్యర్థి నల్లగట్ల స్వామిదాస్‌పై 1,676 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో రక్షణ నిధికి 78,144 ఓట్లు రాగా, టిడిపి అభ్యర్థి స్వామిదాస్‌కు 76,468 ఓట్లు వచ్చాయి. 2019 ఎన్నికల్లో ఇక్కడ పోటీ చేసిన టిడిపి అభ్యర్థి కొత్తపల్లి శామ్యూల్ జవహర్‌పై 10,835 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈ ఎన్నికల్లో రక్షణ నిధికి 89,118 ఓట్లు, జవహర్‌కు 78,283 ఓట్లు పోలయ్యాయి.

దంపతుల ఆత్మహత్య

(మొదటి పేజీ తరువాయి)

ధృవీకరించారు. తండ్రి మరణించిన విషయాన్ని తల్లి కనకదుర్గకు కుమారుడు ఫోన్ చేసి చెప్పాడు. భర్త మరణ వార్త విని మనస్థాపానికి గురైన కనకదుర్గ ఇంట్లోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యులు ఇంటికి వచ్చి చూసేసరికి ఆమె ఉరితాడుకు వేలాడుతూ కనిపించింది. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. రోజూ కళ్ల ముందు తిరిగాడే దంపతులు మరణించడంతో వాసవి నగర్‌లో విషాదఛాయలు అలముకున్నాయి. గుడివాడ వన్‌టౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉద్యోగులకు బకాయిలు వెంటనే చెల్లించాలి

యుటిఎఫ్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఉద్యోగ, ఉపాధ్యాయుల బకాయిల విషయంలో ప్రభుత్వ వైఖరి అవలంభించకుండా వెంటనే బకాయిలు చెల్లించాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. విజయవాడ రాఘవయ్యపార్కు వద్ద గల యుటిఎఫ్ భవన్‌లో యుటిఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా కార్యవర్గ సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పెండింగ్ బకాయిలు రూ.20వేల కోట్ల కోసం ఉద్యోగస్తులు ఆందోళన చేయడం ఏ ప్రభుత్వంలోనూ చూడలేదన్నారు. ఉద్యోగుల ఆవేదనను అర్థం చేసుకోకుండా ముందుకు వెళితే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుంటుందన్నారు. నూతన పిఆర్‌సి అమలు చేసే వరకు ఐఆర్ 30 శాతం ప్రకటించాలని డిమాండ్ చేశారు పిడిఎఫ్ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రభుత్వం గత ఐదేళ్లలో ఒక్క డిఎస్‌సి కూడా నిర్వహించకుండా ఉపాధ్యాయ, నిరుద్యోగ అభ్యర్థులను మోసం చేసిందన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.పి.మనోహర్ కుమార్ మాట్లాడుతూ హక్కుల సాధన కోసం పోరాడే ఉద్యమ నాయకులపై కేసులు నమోదు చేయడాన్ని తప్పుబట్టారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుందరయ్య మాట్లాడుతూ పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24న జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈనెల 31 నుండి ఫిబ్రవరి 3 వరకు రిలే దీక్షలు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో యుటిఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, జిల్లా నాయకులు పి.నాగేశ్వరరావు, ఎం.కృష్ణయ్య, డి.అపర్ణ, కె.గంగరాజు, డి.హరిప్రసాద్, బి.రమణయ్య, జె.సుధాకర్, ఏ.అనంత్‌కుమార్, పలువురు పాల్గొన్నారు.

అంబేద్కర్ కాలనీలో బైక్ ర్యాలీ

ప్రజాశక్తి - విజయవాడ : స్వరాజ్య మైదానంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ముందుగా గవర్నమెంట్ ప్రెస్ వద్దగల అంబేద్కర్ విగ్రహానికి. కాలనీ పెద్దలు పూల మాలలు వేశారు. అనంతరం అంబేద్కర్ కాలనీ వీధుల్లో డబ్బు వాయిద్యాలు, బాణాసంచాతో ప్రదర్శన జరిపారు. బైక్ ర్యాలీగా స్వరాజ్య మైదానానికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, మహిళలు, యువకులు, పిల్లలు, అభిమానులు పాల్గొని ఈ విజయవంతం చేశారు.

విజయవాడలో లెనిన్ విగ్రహ ప్రతిష్ట క్రమం, కృషి

గొప్ప రాజకీయ సిద్ధాంతవేత్త, మహత్తర అక్టోబర్ విప్లవ సారథి వ్లదిమిర్ ఇల్విచ్ ఉల్యానొవ్ లెనిన్ (ఐ.వి.లెనిన్) కాంస్య విగ్రహాన్ని 1987 ఆగస్టు 22న సుప్రీం సోవియట్ ఉపాధ్యక్షురాలు ఉక్రేనియన్ రిపబ్లిక్ అధ్యక్షురాలు వి.ఎస్.షెవ్‌చెంకో ఆవిష్కరించారు. అదే ఏడాది ఆగస్టు 9న భారత, సోవియట్ శాంతి - స్నేహ - సహకార 16వ వార్షికోత్సవం, భారత స్వాతంత్ర్యం 40వ వార్షికోత్సవం, సోవియట్ అక్టోబర్ మహావిప్లవ 70వ వార్షికోత్సవం కూడా. ఆ సందర్భాన్ని పురస్కరించుకుని అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు నడిబొడ్డున ఉన్న విజయవాడ గవర్నరుపేటలోని విజిటిఎం అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ (ఉడా) కార్యాలయం ఎదురుగా ఈ విగ్రహ ప్రతిష్టాపన జరిగింది. భారత్, సోవియట్ మైత్రి, శాంతి ఉద్యమాల శ్రేయోభిలాషి, విజయవాడ నగర ప్రముఖుల్లో ఒకరైన చుక్కపల్లి పిచ్చయ్య కన్వీనర్‌గా వివిధ రాజకీయ పార్టీలు, సేవా సంస్థలు, స్నేహ, సహకార సంఘాలకు చెందిన పలువురు ప్రముఖులతో ఏర్పడిన విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ఆధ్వర్యాన ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. లెనిన్ విగ్రహ ప్రతిష్టాపనకు 1960లో మొదటి ప్రయత్నం జరిగింది.

నేడు లెనిన్ శత వర్ధంతి సభ

ప్రజాశక్తి - విజయవాడ : సోషలిస్ట్ వ్యవస్థ రూపశిల్పి, ప్రపంచ మానవాళికి మార్గదర్శి వి.ఐ.లెనిన్ శత వర్ధంతి సందర్భంగా ఆదివారం ఉదయం 10 గంటలకు సభ జరుగుతుంది. వి.ఐ.లెనిన్ శతవర్ధంతి నిర్వహణ కమిటీ, ప్రజాశక్తి - విశాలాంధ్ర ప్రచురణ సంస్థల ఆధ్వర్యాన గవర్నరుపేట లెనిన్ సెంటరులోని విగ్రహం వద్ద జరిగే ఈ సభలో పలువురు వామపక్షాల నేతలు పాల్గొంటారు.

1981లో జరిగిన విజయవాడ నగర పాలక సంస్థ ఎన్నికల్లో ఉభయ కమ్యూనిస్టుపార్టీలు అధికారంలోకి రాగానే, నగరంలోని పలు రహదారులకు, కట్టడాలకు స్వాతంత్ర్య పోరాటంలో అసువులుబాసిన జాతీయ నాయకులతోపాటు అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన కారల్‌మార్క్స్, ఎంగెల్స్, లెనిన్, జార్జి డిమిట్రోవ్ తదితర నాయకుల పేర్లను పెట్టడం, విగ్రహాలను ప్రతిష్టించడం వంటివి చేపట్టింది. దీనికి విజయవాడ నగర ప్రజల నుండి మంచి మద్దతు లభించింది. ఈ నేపథ్యంలోనే మహనీయుడు లెనిన్ విగ్రహాన్ని నగరంలోని బెంజిసర్కిల్‌లో ప్రతిష్టించాలన్న ఆలోచన మళ్లీ మొగ్గతొడిగింది. 1985 మే 3న విజయవాడ కార్పొరేషన్లో ఇందుకు సంబంధించిన తీర్మానం ఆమోదం పొందింది. అంతకుముందే సోవియట్ రష్యా సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఆర్కంగలేవ్, ప్రఖ్యాత శిల్పి, ఆర్డర్ ఆఫ్ లెనిన్ అవార్డు గ్రహీత ఓరఖోవ్, బలెగ్ ఎ హెమనోవ్ తదితర ప్రతినిధులు విజయవాడ వచ్చారు. మూడు రోజులపాటు ఉండి విగ్రహ ప్రతిష్టాపనకు బెంజిసెంటరు ప్రాంతాన్ని పరిశీలించారు. విజయవాడ నగర పాలక సంస్థకు విగ్రహాన్ని ఉచితంగా ఇచ్చేందుకు అంగీకరించారు. 1985 ఆగస్టులో మాస్కోలో జరిగిన భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా సోవియట్ ప్రభుత్వ ప్రతినిధులను విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ప్రతినిధులు మరోసారి కలిసి ప్రతిష్టాపన పనుల పురోగతి గురించి వివరించారు. బెంజిసర్కిల్ ప్రాంతం జాతీయ రహదారుల మధ్యలో ఉందనే పేరుతో రాష్ట్ర ప్రభుత్వపు జాతీయ రహదారుల ఇంజినీరింగ్ విభాగం విగ్రహ ప్రతిష్టాపనకు అనుమతి నిరాకరించింది. దీంతో విగ్రహ ప్రతిష్టాపన స్థలాన్ని మార్పుచేస్తూ 1986 మే 7న కార్పొరేషన్ మరోసారి తీర్మానించింది. 1987 ఏప్రిల్ 22న లెనిన్ జయంతి సందర్భంగా విగ్రహావిష్కరణ జరపాలని ప్రతిష్టాపన కమిటీ నిర్ణయించింది. పాపులర్ షూమార్ట్ అధినేత చుక్కపల్లి పిచ్చయ్య సారథ్యంలోని ఈ కమిటీ 300 మంది ప్రముఖులు, సుమారు 10 వేల మంది దాతలను కలిసి రూపాయి మొదలు రూ.5 వేల వరకు ఒక్కొక్కరి నుంచి విరాళాలు సేకరించింది. కమిటీ కన్వీనర్ చుక్కపల్లి పిచ్చయ్య తన తల్లి జ్ఞాపకార్థం రూ.25 వేల భూరి విరాళాన్ని మొదటగా ప్రకటించారు.

1985 మార్చి చివరినాటికే సోవియట్‌లో విగ్రహం తయారైంది. అదే ఏడాది ఏప్రిల్ 14నాటికి అది విశాఖపట్నం ఓడరేవుకు చేరింది. కానీ ఏప్రిల్ 22న ప్రతిష్టించేందుకు వీలుగా దానిని విజయవాడ తీసుకువడం సాధ్యం కాలేదు. విశాఖపట్నం కస్టమ్స్ అధికారులు లెనిన్ విగ్రహంపై రూ.70 వేల పన్ను విధించడమే ఇందుకు కారణం. అయితే కమిటీ ఈ డబ్బులు చెల్లించదలచుకోలేదు. ఈ చర్య విప్లవకారుని విగ్రహానికి, రాష్ట్ర ప్రజలకేగాక యావత్ దేశ ప్రజలకే అవమానంగా భావించి ఈ సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించుకుంది. మొదట ఆర్థిక శాఖ అధికారులతో సంప్రదించినా ప్రయోజనం లేకపోవడంతో సమస్యను నేరుగా ప్రధాని రాజీవ్‌గాంధీ దృష్టికి తీసుకెళ్లింది. ఎట్టకేలకు ప్రధాని రాజీవ్‌గాంధీ జోక్యంతో కస్టమ్స్ డ్యూటీ రూ.70 వేలు చెల్లించకుండానే విగ్రహాన్ని అందుకున్నారు. ఈ మొత్తం వ్యవహారం పూర్తయ్యేసరికి లెనిన్ జయంతి అయిన ఏప్రిల్ 22 దాటిపోయింది. దీంతో మరో చారిత్రక సమయం కోసం ఆవిష్కరణను వాయిదా వేశారు. గ్రానైట్ మెటల్‌తో నిర్మించిన బేస్‌మెంట్‌పై ఏర్పాటు చేసిన 12.5 అడుగల ఎత్తయిన ఈ కాంస్య విగ్రహాన్ని 1987 ఆగస్టు 22న సుప్రీం సోవియట్ ఉపాధ్యక్షురాలు వి.ఎస్.షెవ్‌చెంకో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చుక్కపల్లి పిచ్చయ్య అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ ప్రధాన కార్యదర్శి చండ్ర రాజేశ్వరరావు, సిపిఎం ప్రధాన కార్యదర్శి ఇ.ఎం.ఎస్.నంబూద్రిపాద్ సందేశాలిచ్చారు. వేలాది మంది కార్యకర్తలు, కమ్యూనిస్టు ఉద్యమ శ్రేయోభిలాషులు, పుర ప్రముఖులు, మేధావులు హాజరయ్యారు.

- కృష్ణాజిల్లా డెస్క్

ప్రత్రికా ప్రకటన

మహారాజశ్రీ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి, ఏలూరు వారి కోర్టులో

H.M.O.P. No. 23/2023

Between:

మోరపాక వెంకట రామాచార్యులు **-పిటిషనర్**

AND

మోరపాక @ గంటల నాగ వెంకట లక్ష్మి ప్రసన్నకుమారి **-రెస్పాండెంట్**

To:

మోరపాక @ గంటల నాగ వెంకట లక్ష్మి ప్రసన్నకుమారి, W/o. వెంకట రామాచార్యులు, D/o. గంటల మాధవాచార్యులు, హిందూ, స్త్రీ, వయస్సు 27 సం॥లు, డో.నెం. 1-97, నూతిపాడు గ్రామం - 521 227, వేమురెడ్డిపల్లి (P.D), విస్సన్నపేట మండలం, కృష్ణా జిల్లా.

పై నంబరు గల విడాకుల కేసులో పైన తెల్పిన గౌరవ కోర్టు వారు మీకు సమన్లు జారీ చేసి మిమ్మల్ని కోర్టుకు హాజరు కావాలని ఆదేశించినప్పటికి సదరు సమన్లు మీరు తీసుకోనందు వలన పైన తెల్పిన గౌరవ కోర్టువారు ప్రత్యామ్నాయంగా ఈ పేపరు ప్రకటన ద్వారా సమన్లు సర్వీస్ చేయమని ఆదేశించియున్నారు. అందువలన మీకు తెలుపునది ఏమనగా పై నెంబరు కలిగిన విడాకులు కేసు ది. 29-01-2024వ తేదీకి వాయిదా పడియున్నది. ఆ దినమున అనగా **ది. 29-01-2024వ తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు** పైన తెలిపిన గౌరవ కోర్టు వారి ముందు తప్పనిసరిగా హాజరు కావలెను. ఆవిధంగా హాజరు కాని యెడల గౌరవ కోర్టు వారు మిమ్మల్ని ఎక్స్‌పార్టీ చేసి మీకు వ్యతిరేకంగా తీర్మానించెదరని యిందుమూలముగా మీకు తెలియపర్చడమైనది.

M.CH.KRISHNAMACHARYULU
ANAM DURGA RAO
Tadepalligudem Advocates, Tadepalligudem
19-01-2024 Cell: 7036076151

మహారాజశ్రీ నాల్గవ అదనపు జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు, విజయవాడ.

ఓ.యస్. నెం. 1213/2023

బిట్వీన్ :
1) డెక్కా శ్యామ్‌కుమార్
2) డెక్కా వినయ్‌కుమార్ .... వాదులు
మరియు
1) పెయ్యల నాగేశ్వరరావు
2) గుమ్మడి కోటేశ్వరరావు ... ప్రతివాదులు

టు : ప్రతివాది నెం.2 :
గుమ్మడి కోటేశ్వరరావు, తండ్రి : లేటు సుబ్బారావు, నివాసం : రామాలయం దగ్గర, పాత ఎస్.సి. కాలనీ, మద్దూరు (పోస్టు), కంకిపాడు మండలం, కృష్ణాజిల్లా - 521151.

ఇందలి వాదులు పై నెంబరు దావాను ప్రతివాదులపై ఇంజక్షన్ ఆర్డరు పొందుట కొరకు దాఖలు చేసియున్నారు. సదరు దావా ప్రతివాది నెంబర్-2 యొక్క హాజరు నిమిత్తం ది. 06-02-2024వ తేదీన వాయిదా కలదు. కావున ఇందలి ప్రతివాది నెంబర్-2, ది. 06-02-2024వ తేదీ ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట గానీ, లాయరుగారి ద్వారా గాని హాజరై వారి అభ్యంతరములు తెలియజేసుకొన వలెను. లేనియెడల ప్రతివాది నెంబర్-2 పరోక్షమున తీర్మానం జరుగునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(కోర్టువారి ఆదేశంతో)

ఎ. పద్మనాభం,
విజయవాడ. **వాది తరఫు న్యాయవాది,**
తేది : **విజయవాడ.**

నోటీసు

మహారాజశ్రీ 16వ అదనపు జిల్లాజడ్జి నందిగామ వారి కోర్టులో

GWOP No. 93/2023

బిట్వీన్ :
షేక్ కాశింబీ .... పిటీషనర్
మరియు
నిల్ ... రెస్పాండెంట్

పై నెంబరు GWOP పిటీషన్‌లో తన పిల్లలు 1. షేక్ రషీద్, 2. షేక్ కరీముల్ల మరియు 3. షేక్ ముబిన బేగంలకు గార్డియన్‌గా ఉండుటకు పిటీషనర్ పిటీషన్ దాఖలు చేసి ఉన్నారు. సదరు పిటీషనర్ గార్డియన్‌గా ఉండుటకు ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్న యెడల పై కోర్టువారి యెదుట ది. 23-01-2024 ఉదయం 10-30 గం.లకు కోర్టువారి ఎదుట మీరు గానీ, మీ న్యాయవాది ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు వున్నచో తెలుపుకోగలరు. లేనిచో మీకు పరోక్షంగా కోర్టువారు తీర్మానించెదరు.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

జగ్గయ్యపేట,
తేది : 23-1-2024

శ్యామల నరసింహారెడ్డి,
రావూరి వీర లక్ష్మీనారాయణ,
న్యాయవాదులు,
జగ్గయ్యపేట - 521175.
సెల్ : 98481 46477, 98483 26243.

మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం 2వ అదనపు జ్యూడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కమ్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో

ఓ.యస్.నెం. 208/2023

బిట్వీన్ :
కొట్టి యుగంధర్ ....వాది
మరియు
కొట్టి అనసూర్యమ్మ @ అనసూర్య ... ప్రతివాది
భర్త: (లేటు) నాగేశ్వరరావు, డోర్ నెం. 1-114, మల్లవోలు గ్రామం, గూడూరు మండలం, కృష్ణాజిల్లా.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం ది. 02-02-2024నకు వాయిదా అయివున్నది. కావున సదరు వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట మీరు స్వయంగా గానీ, లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 02-02-2024

నున్నా అరవింద్
మచిలీపట్నం **వాది తరఫున న్యాయవాది**
ది.19-1-2024 **మచిలీపట్నం.**

మహారాజశ్రీ నాల్గవ అదనపు జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు, విజయవాడ.

ఐ.ఎ. నెం. 378/2023 ఇన్
ఓ.యస్. నెం. 1213/2023

బిట్వీన్ :
1) డెక్కా శ్యామ్‌కుమార్
2) డెక్కా వినయ్‌కుమార్ .... పిటీషనర్లు/వాదులు
మరియు
1) పెయ్యల నాగేశ్వరరావు
2) గుమ్మడి కోటేశ్వరరావు
... రెస్పాండెంట్లు / ప్రతివాదులు

టు : రెస్పాండెంట్ నెం.2 :
గుమ్మడి కోటేశ్వరరావు, తండ్రి : లేటు సుబ్బారావు, నివాసం : రామాలయం దగ్గర, పాత ఎస్.సి. కాలనీ, మద్దూరు (పోస్టు), కంకిపాడు మండలం, కృష్ణాజిల్లా - 521151.

ఇందలి పిటీషనర్లు **ఐ.ఎ. నెం. 378/2023** నెంబరు పిటీషన్‌ను **ఓ.యస్.నెం. 1213/2023** నందు టెంపరరీ ఇంజక్షన్ మంజూరు చేయవలసినదిగా దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్ 2వ రెస్పాండెంట్ హాజరు నిమిత్తం ది. 06-02-2024వ తేదీన వాయిదా కలదు. కావున ఇందలి 2వ రెస్పాండెంట్లు ది. 06-02-2024వ తేదీ ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట గానీ, లాయరుగారి ద్వారా గాని హాజరై వారి అభ్యంతరములు తెలియజేసుకొన వలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానం జరుగునని ఇందుమూలంగా తెలియజేయడ మైనది.

(కోర్టువారి ఆదేశంతో)

ఎ. పద్మనాభం,
విజయవాడ. **వాది తరఫు న్యాయవాది,**
తేది : **విజయవాడ.**

జానపద కళలు తెలుగుదనానికి ప్రతీకలు

సాహితీవేత్త డాక్టర్ జి.వి.పూర్ణచందు

మాట్లాడుతున్న పూర్ణచందు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: జానపద కళలు తెలుగువారి తెలుగుదనానికి ప్రతీకలు అని ప్రముఖ సాహితీవేత్త, పరిశోధకుడు డాక్టర్ జి.వి పూర్ణచందు అన్నారు.భావ తరంగిణి సాంస్కృతిక సంస్థ ఆధ్యర్యాన స్థానిక మహతి కళావేదికలో శనివారం సాయంత్రం జరిగిన జానపద కళా వైభవం-ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమంలో జరిగింది.ఈ కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతు జానపద కళారూపాల్లో మన సంస్కృతీ ఆచార వ్యవహారాలన్నీ ఇమిడి ఉన్నాయన్నారు. జాతి నిర్మాణానికి కావాల్సిన పునాదులన్నీ జానపద కళలలోనే ఉన్నాయని, ఆ పునాదులను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని డాక్టర్ పూర్ణచందు అన్నారు. జానపద సాహిత్యంలో సంస్కృతి సంప్రదాయాలతో పాటు వైద్య విషయాలు, ఆహార విషయాలు కూడా ఉన్నాయని ఆయన సోదాహరణంగా వివరించారు. కృష్ణాజిల్లా రచయితల సంఘ అధ్యక్షులు గుత్తికొండ సుబ్బారావు గౌరవ అతిధిగా మాట్లాడుతూ బావతరంగిణి సంస్థ జానపద కళాకారులను గుర్తించి వారికి పురస్కారాలు ఇచ్చి గౌరవించడం అభినందనీయమన్నారు.తరతరాల మన జానపద కళారూపాలను, కళాకారులను ప్రోత్సహించి పోషించడం మన ధర్మం అని అన్నారు.విశ్రాంత చరిత్ర అధ్యాపకులు, సాహితీ విశ్లేషకులు ఎస్. వెంకటేశ్వరరావు అధ్యక్షోపన్యాసం చేస్తూ ఆదినుండి కూడా జానపద సాహిత్యం, కళారూపాలు సమాజాన్ని చైతన్య పరచడంలో ప్రముఖ పాత్ర వహించాయని వాటి సేవలు ఎప్పటికీ మరువలేనివని అన్నారు.ప్రత్యేక ఆహ్వానితులు మచిలీపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ టి.పెద్దిరాజు జానపద కళల గురించి తనదైన వాక్చాతుర్యంతో, పాటలు,పద్యాలతో మాట్లాడి ఆట్టుకున్నారు.సభలో న్యాయవాది జె.మల్లికార్జున ప్రసాద్,శ్రీ సరస్వతీ కళా సమితి ప్రధాన కార్యదర్శి లయన్ జి. రామ బ్రహ్మం,భావతరంగిణి సంస్థ గౌరవాధ్యక్షులు కంచనపల్లి కృష్ణ మోహన్ రావు, భావతరంగిణి అధ్యక్షులు భవిష్య లు ప్రసంగించారు.ప్రముఖ రచయిత్రి గుడిపూడి రాధికారాణి తొలుత సభకు స్వాగతం పలికారు.

భావ తరంగిణి ప్రతిభా పురస్కారాలు అందజేత

డాక్టర్ చింతలపాటి మురళీకష్ణ (పద్యం), మడమల రాంబాబు(హరికథ),కుందా ఆంజనేయ శర్మ (భజన), సగ్గుర్తి నాగశిరోమణి(యోగ), గరిమెళ్ళ వెంకట బాల నాగమణి (కోలాటం)లు ప్రతిభా పురస్కారాలు అందుకున్నారు. సంకా లక్ష్మీ కుమారి, కొమ్మూరి జయశ్రీ (కళాత్మక దండల రూపశిల్పులు),మేడిశెట్టి యోగేశ్వరరావు (కవిత్వం),కాపవరపు పావని (బాలవికాసం) భావ తరంగిణి అభినందన పురస్కారాలు అందుకున్నారు. సంగీత విద్వాంసురాలు కాళీపట్నపు ఉమ పర్యవేక్షణలో అప్పినేడి పోతరాజు, ఎల్ విజయలక్ష్మి, రాధికా సుబ్రహ్మణ్యం, సింగరాజు కళ్యాణి, గురుజాడ రాజరాజేశ్వరి, ఎఎల్‌బి శాస్త్రి, మాజేటి లక్ష్మీకాంతం, కె.శిరీష జానపద కళా వైభవం కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు.

రేపటి నుంచి ఉచిత కుట్టు శిక్షణ

ప్రజాశక్తి-ఉంగుటూరు: మండలంలోని ఆత్కూరు స్వర్ణ భారతి ట్రస్ట్‌లో ఈ నెల 22 నుండి ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరం ప్రారంభమవుతుందని యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ మల్లికార్జున రెడ్డి అన్నారు. శనివారం స్వర్ణభారతి ట్రస్ట్ నందు జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 22 నుండి ప్రారంభం కాబోతున్న కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం నిర్వహణకు పూర్తిస్థాయి బాధ్యత యూనియన్ బ్యాంక్ నుండి తీసుకుంటామని ఈ శిక్షణ శిబిరంలో 18 నుండి 45 సంవత్సరాల వయసు వరకు 35 మందికిపైగా ఉన్నారని వీరికి శిక్షణ సమయంలో ఉచిత భోజనం టిఫిన్ టీ సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎంపిడిఓ శేషగిరిరావు మాట్లాడుతూ శిక్షణ ఆనంతరం ఉచితంగా కుట్టు మిషన్ అందజేస్తామని, వీరిని విశ్వకర్మ పథకంలో చేర్పించి లక్ష రూపాయల వరకు రుణం అందించేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణభారతి ట్రస్ట్ డైరెక్టర్ డి పరదేశి, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన 'ఆడుదాం ఆంధ్ర' పోటీలు

ప్రజాశక్తి-ఉంగుటూరు: మండలంలోని తేలప్రోలు ఉషారామ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో గత 10 రోజులుగా నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం శనివారంతో ముగిసాయని ఎంపిడిఓ శేషగిరిరావు అన్నారు. ఈ సందర్భంగా విజేతలకు అభినందనలు తెలియజేశారు. పురుషుల టీం, లో క్రికెట్ మానికొండ టీం ప్రథమ స్థానంలో. వాలీబాల్ నందమూరు టీం, కబడ్డి ఆత్కూరు టీం, కోకో ఉంగుటూరు టీం, షటిల్ పెద్దావుటపల్లి టీం ప్రథమ స్థానంలో నిలిచారు. మహిళా టీం లో కబడ్డీ లంకపల్లి, షటిల్ ఆత్కూరు టీం లు ప్రథమ స్థానంలో నిలిచారు. వీరందరికి నియోజకవర్గ స్థాయిలో జనవరి 24 నుండి జరిగే పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉషారామ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ జీవీకేఎస్ ప్రసాద్ తదితరులు

అవనిగడ్డలో గెలుపొందిన క్రీడాకారులు

ఉంగుటూరులో గెలుపొందిన క్రీడాకారులు

పాల్గొన్నారు. **అవనిగడ్డ:** ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి ఆటల పోటీలు శనివారం ముగిశాయి. గత రెండు రోజుల నుండి అవనిగడ్డ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో మండల స్థాయి క్రికెట్ కబడ్డీ బ్యాట్మెంటన్ కోకో పోటీలు నిర్వహించారు. క్రికెట్ పోటీల్లో పులిగడ్డ సచివాలయం టీం విజేతలుగా నిలవగా పురుషుల కబడ్డీ పోటీల్లో అవనిగడ్డ రెండు సచివాలయం విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతి దేవి, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, ఎంపీడీవో ఎం మరియాదేవి, తాసిల్దార్ ఎల్ వి ఎస్ రామకృష్ణ, వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ బాష, ఎంపిటిసి సభ్యులు వర్రె నరేష్ బాబు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన సెయింట్ జాన్స్ క్రీడోత్సవాలు

ప్రజాశక్తి-గన్నవరం: విద్యార్థుల సంపూర్ణ మూర్తిమత్వాభివద్ధికి కషిచేయుచున్న అరుదైన పాఠశాలలో వి.యస్. సెయింట్ జాన్స్ అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని, విద్యా, బుద్ధి, విలువలు, సంస్కారం, సామాజికతలను సమపాళ్లలో అందిస్తూ ఉన్నత విద్యా ప్రామాణాలతో నడుస్తున్న సంస్థ అని , స్థానిక వి.యస్. సెయింట్ జాన్స్ మాధ్యమికోన్నత పాఠశాల క్రీడోత్సవం కార్యక్రమంకు ముఖ్య అతిథిగా వచ్చిన రాష్ట్ర మైనారిటీ సంస్థ స్పెషల్ సెక్రటరీ శ్రీ మహ్మద్ ఇంతియాజ్ గారు కొనియాడారు. గౌరవ అతిథిగా శ్రీ గోళ్ళనారాయణరావు గారు మాట్లాడుతూ క్రమశిక్షణ, ఉత్తమ శిక్షణ ఉన్నత ప్రమాణాలను అందించే అత్యుత్తమ పాఠశాల అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గత విద్యాసంవత్సరం పాఠశాల10వ తరగతిలో అత్యధిక మార్కులతోపాటు సోషల్, సైన్స్ సబ్జెక్టులో అధిక మార్కులు సాధించిన రెబెక , 12వ తరగతి అత్యధిక మార్కులు , సాధించుటయే కాక నీట్ లో మంచి ఫలితాలు సాధించిన హీరారేష్మి , సబ్జెక్టు వారిగా గణిత శాస్త్రం లో కె. స్టీఫెన్ పాల్ నూటికి నూరు మార్కులు సాధించారు. తెలుగు అత్యధిక మార్కులు పొందిన వై. సంహిత , అనంత లక్ష్మీ, జ్ఞానేశ్వరి , చాందిని తెలుగు తోపాటు సోషల్ అధిక మార్కులు పొందినది. లూర్దు లహరి ఇంగ్లీషు , భార్గవ్ హిందీ లో అధిక మార్కులు పొందిన వారికి బంగారు పతకాలు అందిచారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకుని బయటకు వెళ్ళే ఉత్తమ విద్యార్థులకు బెస్ట్ అవుట్ గోయింగ్ బాయ్ వి. యన్. వి రాకేశ్వర్ , గల్స్ గా ఆర్ శ్రీనిధి మరి యు జె.చాతుర్య లను, బెస్ట్ స్పోర్ట్స్ బాయ్ యం.నిహార్‌కుమార్ , బెస్ట్ గాల్ ఆర్. సుప్రియ, బెస్ట్ డాన్సర్ జె మహిమాచౌదరిలను ఎంపిక చేసి బంగారు పతకాలను అందించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన కె.పి.రావు పాఠశాలను అభినందిస్తూ పాఠశాల కు అవసరమైన సిమ్మింగ్ పూల్ నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సహకారం అందిస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం బార్ ఆసోషియేషన్ ప్రెసిడెంట్ ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. 200మీ. రిలే పరుగు పందెం నిర్వహించారు. విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రెవ. బ్రదర్. సంతోష్‌కుమార్ , రెవ. జిమ్మి కురియోకోస్ , రెవ. బ్రదర్. భల్లా జోసఫ్, రెవ. బ్రదర్. జయబాలన్ పాల్గొన్నారు.

సమస్యలపై అధికారులను నిలదీసిన సభ్యులు

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ తుంగల సుమతి దేవి అధ్యక్షతన శనివారం మధ్యాహ్నం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ఎంపీటీసీలు ప్రాంతాల్లోని సమస్యలను అధికారులు దష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా జగనన్న కాలనీల లే అవుట్‌లలో మౌలిక వసతులపై విద్యుత్ సమస్యలపై అధికారులను ఎంపీటీసీ బొప్పన భాను మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ బాష నిలదీశారు. ముఖ్యంగా తిప్పపాలెం లేఅవుట్లలో మంచినీటి సమస్య పాత ఎడ్ల లంకెళ్లే దారిలో ఉన్న లేఔట్లలో విద్యుత్ సమస్యలపై ప్రశ్నించారు. దీనిపై విద్యుత్ శాఖ ఏఈ వెంకటేశ్వరరావు సమాధానం చెప్పారు. అవనిగడ్డలలోని లేఔట్లలో ఇంకా 850 మంది నిర్మాణాలు చేపట్టలేదని గృహ నిర్మాణ సంస్థ అధికారుల దష్టికి తీసుకువచ్చారు. అనంతరం శాఖల వారీగా సమీక్షలు నిర్వహించారు చేయూత మార్ట్‌లో నాసిరకం సరుకులు అమ్ముతున్నారంటూ ఏసి రవికుమార్ దృష్టికి మహిళ సభ్యులు తీసుకురావడం జరిగింది. దీనిపై పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఏసీ సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ఎప్పట్లాగానే అధికారుల హాజరుతక్కువ ఉండడం పట్ల సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.మరియాదేవి, తాసిల్దార్ ఎల్‌విఎస్ రామకృష్ణ, వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర విభజన పర్యవసానాలపై సదస్సు

ప్రజాశక్తి-అవనిగడ్డ: స్థానిక డిగ్రీ కళాశాలలో ఏపీ విభజన కారణాలు ప్రభావాలు అనే అంశంపై సదస్సు శనివారం నిర్వహించారు. అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర అర్థశాస్త్రం విభాగాల ఆధ్వర్యంలో ఒకరోజు జాతీయ కార్యశాల ఆంధ్రప్రదేశ్ విభజన కారణాలు ప్రభావాల అనే అంశంపై నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి తొలి తరం తెలంగాణ విమోచన ఉద్యమకారుడు విశ్రాంత అర్థశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ తిప్పన సిద్ధులు ముఖ్యఅతిథిగా పాల్గొని ఉపన్యాసించారు. ఆంధ్రప్రదేశ్ విభజన నేపథ్యంలో సమకాలీన పరిస్థితులు ఈ తరం యువత అవగాహన చేసుకోవాలని సూచించారు. తెలంగాణ విమోచన ఆవశ్యకత ఉద్యమ దశలు ఉద్యమంలో యువత విద్యార్థుల పాత్ర గురించి తిప్పనసిద్దులు వివరించారు. పామర్రు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఏ మాధవి రిసోర్స్ పర్సన్ గా హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ విభజనకు దారి తీసిన ఆర్థిక కారణాలు వ్యవసాయ రంగము గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో చరిత్ర అధ్యాపకులు డాక్టర్ డి రాజ్యలక్ష్మి, అర్థశాస్త్ర అధ్యాపకురాలు ఏ వీర కుమారి, వైస్ ప్రిన్సిపాల్ రాజనాల అంకారావు, ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ సంధ్య పాల్గొన్నారు

యుటిఎఫ్ కొవ్వొత్తుల ప్రదర్శన

ప్రజాశక్తి-అవనిగడ్డ: ఉపాధ్యాయ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో అవనిగడ్డలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బి కనకారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏపీజిఎల్ఐ బకాయిలు 330 కోట్లు, సరెండర్ లీవ్ బకాయిలు 4500 కోట్లు, పిఅర్‌సి డిఏ అరియర్స్ బకాయిలు 7382 కోట్లు చెల్లించాలని ఒకటవ తేదీనే జీతాలు ఇవ్వాలని ఐఆర్ 30 శాతం ప్రకటించాలని పిఆర్సి విధివిధానాలు రూపొందించాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ కార్యాలయం నుండి వంతెన సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎల్ సుభాషిని, కార్యవర్గ సభ్యులు ఎం పూర్ణచంద్రరావు, కే జీవేంద్రరావు, టి శ్రీను బాబు, జి.శ్రీధర్, ఎన్ ఎన్ స్వామి, కే అశోక్, మస్తాన్, ఎ.సంధ్యారాణి శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

తక్కువ ఎత్తులో విమానం చక్కర్లు

ప్రజాశక్తి మైలవరం : వారం పది రోజులుగా మండలంలోని పలు గ్రామాల మీదుగా అతి తక్కువ ఎత్తులో విమానం ఎగురుతూ చెక్కర్లు కొడుతుండటంతో స్థానిక ప్రజలు ఆసక్తిగా చూస్తున్నారు. పుల్లూరు, మోరుసుమెలి, పొందుగల, దాసులపాలెం, మైలవరం, తోలుకోడు, సజ్జ పాడు తదితర గ్రామాల మీదగా రోజుకు రెండు మూడుసార్లు అటు ఇటు విమానం అతి తక్కువ ఎత్తులో తిరగడంతో స్థానికులు ఏమి జరుగుతుందో అని చర్చించుకుంటున్నారు. గ్యాస్, ఆయిల్ పైపులైన్ల పర్యవేక్షణ కోసమని, అటవీ భూములు సర్వే అని, బొగ్గు నిక్షేపాల కోసం అని పలువురు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. ఎప్పుడు ఆకాశంలో ఎగురుతున్నప్పుడు పక్షిల కనిపించే విమానం నేడు అతి తక్కువ ఎత్తులో కనిపించడంతో మండలంలో విమానం గురించే చర్చించుకోవడం గమనార్హం.

గవదబిళ్లలపై అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : ఇటీవలి కాలంలో దేశంలోని అనేక రాష్ట్రాల్లో గవదబిళ్లల సమస్య వ్యాప్తి చెందుతున్నట్లు నివేదికలు వస్తున్నాయి. ఈ పరిణామం ప్రజారోగ్య అధికారులు అధికంగా దృష్టిని సారించేలా చేసిందని విజయవాడ అంకుర హాస్పిటల్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ కన్సల్టెంట్ డాక్టర్ విజయ్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ గవదబిళ్ళలు ప్రధానంగా లాలాజల గ్రంథులను ప్రభావితం చేసే అత్యంత తీవ్రమైన వైరల్ ఇన్ఫెక్షన్ అన్నారు. ఇది విస్తత స్థాయిలో అసౌకర్యం కలిగించడంతో పాటు సంభావ్య దీర్ఘకాలిక సమస్యలకు దారితీస్తుందని పేర్కొన్నారు. నివారణ వ్యాక్సిన్ ఉనికిలో ఉన్నప్పటికీ, ఇటీవలి వ్యాప్తి తక్కువ స్థాయిలో టీకాలు వేయించుకోవటం వల్లనే జరిగిందన్నారు. నేషనల్ ఇమ్యునైజేషన్ షెడ్యూల్‌లో గవదబిళ్లల వ్యాక్సిన్ లేకపోవడం నిర్దిష్ట జనాభా ఈ సమస్య బారిన పడేందుకు అవకాశం కలిగిస్తుందని తెలిపారు. నివారణకు మూలస్తంభం టీకాలు వేయడం అన్నారు. ఎం.ఎం.ఆర్ వ్యాక్సిన్ ఒక డోస్‌తో 60 శాతం రోగనిరోధక శక్తిని అందిస్తుందని, రెండు డోస్‌లు గవదబిళ్ళలకు వ్యతిరేకంగా 90 శాతం రోగనిరోధక శక్తిని అందిస్తాయి, ఇది వ్యాప్తిని నిరోధించడంలో శక్తివంతమైన సాధనంగా నిలుస్తుందన్నారు.

నూతన విద్యా విధానంతో విస్తృత అవకాశాలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కేంద్రం తీసుకొచ్చిన నూతన విద్యావిధానం ద్వారా యువతకు విస్తత అవకాశాలు లభించను న్నాయని యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ ఛైర్మన్ ఆచార్య మామిడాల జగదీష్ కుమార్ అన్నారు. కాకరపర్తి భావ నారాయణ కళాశాల ఆధ్వర్యంలో వివిధ కళాశాలల అధ్యాపకులతో శనివారం సాయంత్రం జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో ఆచార్య జగదీష్‌కుమార్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మల్టిడైమన్షన్‌లో యుజీ, పీజీ కోర్సులను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఇంటర్న్‌షిప్‌లకు సంబంధించి ప్రముఖ సంస్థలతో విద్యాసంస్థలతో ఒప్పందాలను చేసుకునేందుకు యూజీసీ చర్యలు చేపడుతుందన్నారు. విద్యార్థులు ప్రావీణ్యతను పెంపొందించే దిశగా కళాశాలలు తీసుకునే అన్ని చర్యలకు యూజీసీ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ.నారాయణరావు అధ్యక్షత వహించారు. ఆంధ్రా విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య జీ నాగేశ్వరరావు, కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు టీ శేషయ్య, తూనికుంట్ల శ్రీనివాసు, పొట్టిశ్రీరాములు ఇంజనీరింగ్ కళాశాల కార్యదర్శి పీ.లక్ష్మణస్వామి ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జగదీష్ కుమార్

ఉద్యమం ఉధృతం

అంగన్‌వాడీల సమ్మె శిబిరం వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ప్రభుత్వం మొండి వైఖరితో... అంగన్‌వాడీల ఆరోగ్యాలు క్షీణించిపోతున్నాయి. క్షణం...క్షణం వారి ఆరోగ్యాల పట్ల తోటి అంగన్‌వాడీలు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. దీక్షల్లో ఉన్న తమ సన్నిహితులు కళ్లెదుటే ఆరోగ్యాలు క్షీణిస్తుండటంతో ఏమి జరుగుతుందోనని కొందరు ఏడుస్తుండగా, మరికొందరు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు సంయుక్తంగా నిర్వహిస్తున్న సమ్మెలో భాగంగా అంగన్‌వాడీల నిరవధిక దీక్షలు నాలుగవ రోజుకు చేరాయి. ఎనిమిది రోజుల పాటు 24 గంటల పాటు దీక్షలు చేశారు. శనివారం నాటికి అంగన్‌వాడీల సమ్మె 40వ రోజుకు చేరింది. రాష్ట్రంలోని ఆయా జిల్లాలకు చెందిన ముఖ్య నేతలతో పాటు రాష్ట్రనాయకత్వంలోని పలువురు మొత్తం 15 మంది దీక్షలు చేస్తున్నారు. సిఐటియు నుంచి ఎనిమిది మంది, ఎఐటియుసి నుంచి నలుగురు, అలాగే ఐఎఫ్‌టియు నుంచి మరో ముగ్గురు మొత్తం 15 మంది నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్నారు. వీరికి మద్దతుగా రాష్ట్రంలోని ఆయా జిల్లాల నుంచి ప్రతి రోజు అంగన్‌వాడీలు పెద్ద ఎత్తున విజయవాడకు తరలి వచ్చి సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపి రోజంతా శిభిరంలోనే ఉండిపోతున్నారు. దీక్షలు చేస్తున్న ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు టి గజలక్ష్మీ షుగర్ లెవల్స్ 33 పాయింట్లకు పడిపోయాయి. సుబ్బరావమ్మకు వాంతులు కావడంతో ఆరోగ్యం మరింత క్షీణిస్తుందని వీరిని పరీక్షించిన పలువురు డాక్టర్లు ఆందోళన వ్యక్తం చేశారు. సుబ్బరావమ్మతో పాటు గజలక్ష్మిని శనివారం రాత్రి అంబులెన్స్‌లో అతి బలవంతంగా పోలీసులు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యశాలలో కూడా వైద్యాన్ని సైతం వారు నిరాకరించడం గమనార్హం. తమ న్యాయమైన కోర్కెలు సాధించేంత వరకు ప్రాణాలు పోయినా సమ్మెను విరమించేది లేదని వారు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. శిబిరం వద్ద అంగన్‌వాడీల ఆందోళనలు, పోలీసుల మోహా రింపులు, మీడియా హడా వుడితో శిభిరంలో ఒక్క సారిగా ఉద్రిక్తత చోటు చేసుకుంది. వారి ఆరోగ్యాల పట్ల ఏ నిమిషం ఏమి జరుగుతుందోనని తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పుకనుగుణంగా గ్రాట్యూటీ మంజూరు చేయాలని, మినీ అంగన్‌వాడీలను మైన్ సెంటర్లగా మార్చాలని, మృతి చెందిన అంగన్‌వాడీ కుటుంబానికి ఉద్యోగ కల్పన, రూ.పది లక్షల ఎక్స్‌గ్రేషియా తదితర 11 ప్రధానమైన డిమాండ్స్ సాధన కోసం 40 రోజుల నుంచి వివిధ రూపాల్లో రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఉమ్మడి కృష్ణాజిల్లా పరిధిలో వేలాది మంది అంగన్‌వాడీలు వీరోచితంగా ఉద్యమిస్తున్నారు. అంగన్‌వాడీలు చేస్తున్న న్యాయమైన ఉద్యమానికి సిపిఎం, సిపిఐ, ఇతర వామపక్ష పార్టీలు, వాటి అనుబంధ కార్మిక, కర్షక, ప్రజాసంఘాలు సంపూర్ణ మద్దతునిచ్చాయి. వీటితో పాటు కాంగ్రెస్, ఆప్ పార్టీ, జై భారత్ నేషనల్ పార్టీ, ఇతర పార్టీలు, ఉద్యోగ, కార్మిక సంఘాలు సంపూర్ణ మద్దతు నిచ్చి, సమ్మెశిబిరానికి విచ్చేసి మాట్లాడుతూ ప్రభుత్వాన్ని తూర్పారపడుతున్నారు. అంగన్‌వాడీల్లోని సదరు లబ్దిదారులు సైతం శిభిరం వద్దకు చేరుకొని మద్దతు తెలుపుతున్నారు. ప్రభుత్వ మొండి వైఖరి కారణంగా దళిత, గిరిజన, మైనార్టీ, బిసి తరగతులకు చెందిన లక్షా ఐదు వేల మంది అంగన్‌వాడీలు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెలో ఉన్నారు. గ్రామాలు, పట్టణాలు, నగరాల్లో అంగన్‌వాడీ వ్యవస్థ స్తంభించింది. పసిపిల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు పలు రూపాల్లో ఇబ్బందులు పడుతున్నారు. శుక్రవారం విజయవాడలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తూ దళితుల ఉద్దరణే తమ ప్రభుత్వ ధ్యేయమని చెప్పిన సిఎం, అదే సామాజికవర్గానికి చెందిన వేలాది మంది అంగన్‌వాడీ మహిళలు ప్రాణాలను సైతం లెక్క చేయకుండా సమ్మె చేస్తున్నా...సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం లెక్క చేయకుండా...125 అడుగుల గోతిలో వారి సంక్షేమాన్ని పాతిపెట్టే విధానాలను ఖండిస్తూ ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరిస్తున్నారు.

- రాజు

వీక్షణం

అవినీతి నిర్మూలనకే ఆన్‌లైన్ విధానం

డిసిఎంఎస్ చైర్మన్ పడమట స్నిగ్ధ

మాట్లాడుతున్న స్నిగ్ధ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ధాన్యం కొనుగోలులో అవినీతి ఉండకూడదనే ఉద్దేశంతోనే ఆన్‌లైన్ విధానం ప్రభుత్వం ప్రవేశపెట్టిందని డిసిఎంఎస్ చైర్మన్ పడమట స్నిగ్ధ అన్నారు. నగరంలోని డిసిఎంఎస్ కార్యాలయంలో శనివారం సాయంత్రం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో వరదలు వచ్చిన సమయంలో కొన్ని రోజులు ధాన్యం కొనుగోలు ఆఫ్‌లైన్‌లో కూడా చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వ అనాలోచితన నిర్ణయాల వల్ల రైతులు నష్టపోతున్నారని పెనమలూరు శాసన సభ్యులు పార్థసారధి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. పార్టీ మారుతున్నారు కాబట్టే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. రైతులకు మంచి చేయాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి అనేక కార్యక్రమాలను చేస్తున్నారని తెలిపారు. తేమశాతంతో సంబంధం లేకుండా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. ప్రతి గింజకి ప్రభుత్వం సొమ్ము చెల్లిస్తుందని అన్నారు. అవినీతి లేకుండా పాలన చేస్తున్నా పార్థసారధి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరైనది కాదన్నారు. జగన్‌తోనే తాము రాజకీయ జీవితం ప్రారంభిం చామన్నారు. పెనమలూరులో రక్ష ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించామని నేటికీ కొనసాగుతున్నాయని తెలిపారు. పెనమలూరుకు చెందిన స్థానిక నాయకుడైన మా నాన్న పటమట సురేష్‌బాబుకు సీటు ఇస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. గత 14 సంవత్సరాలుగా పార్టీకోసం పనిచేస్తున్నారని అన్నారు.

ఎల్‌విపిఐ ఆధ్వర్యంలో ఇంటి వద్దకే నేత్ర వైద్య సేవలు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : నగరంలోని ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్య శాలలో హోమ్ కేర్ నేత్ర పరీక్షలను ప్రారంభించినట్లు హాస్పటల్ ప్రతినిధి కె.ఈశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. అంధత్వ నివారణలో విశేష కృషి చేస్తున్న తమ సంస్థ ఉత్తమ వైద్య సంస్థగా పేరుగాంచిందని అన్నారు. ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్యశాల అంధత్వ నిర్మూలనలో భాగంగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఇందులో భాగంగా స్వయంగా తమ వైద్యశాలకు రాలేని వారికోసం ఇంటి వద్దకు వెళ్లి నేత్ర పరీక్షలను వైద్య సేవలను అందించేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, ప్రత్యేక అవసరాలు కల వారి కోసం ఇంటికి వెళ్లి సేవలను అందించనున్నామని దీనికి హోమ్‌కేర్ సర్వీస్ సెంటర్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. వీటికోసం వివరాలకు 0866 – 6712000 లేదా 6712020 ఫోన్ ద్వారా సంప్రదించాల్సిందిగా కోరారు.

శివాలయం అభివృద్ధి పనులపై సమీక్ష

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్ర కీలాద్రిపై శివాలయం ఆలయ అభివృద్ధి పనులపై కార్య నిర్వాహ ణాధికారి కె.ఎస్. రామరావు కార్యాల యంలో శనివారం చర్చించారు. ఆలయ ఇంజి నీరింగ్ అధికారులు, సిబ్బంది, కాంట్రాక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మల్లేశ్వర స్వామివారి ఆలయ పనులు, అన్నదాన భవనం, ప్రసాదం పోటు, ఎలెవేటెడ్ క్యూ కాంప్లెక్స్ పరిశీలించి ఆలయ అధికారులకు త్వరితగతిన పనులు పూర్తి చేయవలసిందిగా కార్యనిర్వాహణాధికారి వారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహక ఇంజినీర్లు కె.వి.ఎస్.కోటేశ్వరరావు, లింగం రమాదేవి, ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాటినం ఆభరణాల పట్ల ఆసక్తి

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ప్లాటినమ్ ఆభరణాల పట్ల ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారని, అందుకే ప్లాటినం షోరూమ్ నందు మరిన్ని ఆభరణాలను అందించేందుకు కృషి చేస్తున్నామని నిర్వాహకులు ఎం.సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈసందర్భంగా ఎం.జి.రోడ్డులోని షోరూమ్ నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా శుభకార్యాలు, వివాహాల ఎంగేజ్‌మెంట్‌తో పాటు వాలంటైన్స్ డే సందర్భంగా ఎక్కువ మంది ప్లాటినం ఆభరణాలను బహుమతులుగా ఇస్తారని అటువంటి వారికి ప్రత్యేకంగా తయారుచేయించినట్లు తెలిపారు. పెండెంట్, ఉంగరాలు, ప్లాటినం హిజ్, మహిళల కోసం చైన్‌లను కూడా షోరూమ్‌లో ఉంచినట్లు తెలిపారు. ప్లాటినం షోరూమ్‌లతో పాటు పీజీఐ అధీకృత రిటైలర్ల వద్ద కూడా తమ ఆభరణాలు ఉంటాయని తెలిపారు.

ముగిసిన క్రికెట్ టోర్నీ

ప్రజాశక్తి - తిరువూరు : ఎన్టీఆర్ జిల్లా తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లాల పరిధిలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ పోటీలు శనివారం ముగిశాయి. బిల్లింగ్ బ్లాక్స్ గ్రూప్ సంస్థ ఆధ్వర్యంలో టేకులపల్లి గ్రామంలో 14 నుండి రెండు జిల్లాల స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభమయ్యాయి. మొత్తం 20 టీమ్‌లు తలపడ్డాయి. చివరి రోజు నగదు బహుమతులను జడ్పీటీసీ యరమల రామచంద్రారెడ్డి అందజేశారు. మొదటి బహుమతి రూ.20,116 టేకులపల్లి టీమ్‌కు, రెండో బహుమతి 15,116 పల్లెర్లమూడి టీమ్‌కు, మూడో బహుమతి కోకిలంపాడు టీమ్‌లు కైవసం చేసుకున్నట్లు నిర్వాహకులు బొగ్గుల శ్రీనివాసరెడ్డి, పాశం జయ ప్రకాశ్ రెడ్డి తెలిపారు.

సత్తా చాటిన డివిఆర్ కింగ్స్

ప్రజాశక్తి - నందిగామ : ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం జరిగిన క్రికెట్ మ్యాచ్‌లో డివిఆర్ కింగ్స్ ఘన విజయాన్ని నమోదు చేశారు. టాస్ ఓడిపోయి ఫీల్డింగ్‌కు దిగిన డివిఆర్ కింగ్స్ ప్రత్యర్థిని తక్కువ స్కోరుతో కట్టడి చేశారు. మొదట బ్యాటింగ్ చేసిన మయూరి సెంటర్ టీం 10 ఓవర్లకు గానూ 8 వికెట్లు కోల్పోయి 49 పరుగులు చేసింది. రెండోసారి బ్యాటింగ్ చేసిన డివిర్ కింగ్స్ 36 వంతులు మిగిలి ఉండగానే మ్యాచ్‌ను ముగించారు. ఆరంభంలో కొంచెం తడబడిన కూడా తర్వాత బ్యాటింగ్‌కు దిగిన షేక్ బాజీ, షేక్ సమీర్ మంచి భాగస్వామ్యాన్ని నమోదు చేసి జట్టును విజయం వైపు పరుగులు పెట్టించారు. బౌలింగ్‌లో షేక్ ఫయాజ్ 13 రన్స్ ఇచ్చి మూడు వికెట్లు తీసి జట్టు విజయంలో తనదైన పాత్ర పోషించాడు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.